వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 28, డిసెంబర్ 2023 16 పేజీలు




# సమర్ధవంతంగా వార్డు సభలు నిర్వహించండి



బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

వార్డు సభల నిర్వహణపై సిబ్బంది, అధికారులకు దిశా నిర్దేశం

నేటి నుంచి వార్డులో అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ

2లో...

# ప్రజాపాలన షురూ



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు శరవేగంగా అడుగులు వేస్తుంది. అందులో భాగంగానే సీఎం రేవంత్, బుదవారం రోజు బాబాసాహెబ్ అంబేద్కర్ రాష్ట్రష సచివలయంలో అభయహస్తం ఆరు గ్యారంటీల పథకాల అమ్మడి దరఖాస్తు పత్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. నేటి నుండి గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధుల సమ న్వయంతో గ్రామ సభలు నిర్వ హించ నున్నారు. ముఖ్యంగా గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న నిరుపేదలు, గూడులేని నిరుపేదలు అర్హులైన పెన్షన్ అందక ఎదురు చూపులు చూస్తున్న పేదలు, గృహలక్ష్మి పథకం నిరుద్యోగ బృతి, రైతుభరోసా నివేశన స్థలాల కోసం, ఉద్యోగాల కోసం...

2లో..

- నేటి నుండి గ్రామ సభలు
- ఉమ్మడి దరఖాస్తు ఫారాలను రిలీజ్ చేసిన సీఎం
- ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం
- పట్టణాల నుండి పల్లెలకు పరుగు
  గ్రామాల్లో నయాజోష్



ఎదురు చూస్తున్న నిరు ద్యోగులు, పనులకోసం పట్టణాలకు వెళ్లి నివసిస్తున్న ప్రజలు దరఖాస్తులు చేసు కోవడం పల్లెలకు పరుగులు పెడుతున్నారు. నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీమతి సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం పకడ్బందీ వ్యూహాలతో సీఎం రేవంత్‌రెడ్డి పక్కా వ్యూహంతో ముందుకు వెళుతున్నారు. ప్రభుత్వం ఏర్పడి నెల రోజుల లోపే గ్రామ సభలలో ప్రజా పాలనకు శ్రీకారం చుట్టారు. అందుకోసం నేటి

వివరాలు 2 లో..

# అస్తవ్యస్తం



- పీహెచ్‌డీ అడ్మిషన్లల్లో అవకతవకలు
- సీనియర్ ప్రొఫెసర్ల ప్రమోషన్లలో అక్రమాలు
- పదవీ కాలం ముగిసే ముందే ఆర్డర్స్
- కేయూలో అధికారుల అవినీతిపై ప్రజావానికి ఫిర్యాదు
- విచారణ జరపాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శికి అకుట్ బాధ్యులు వినతి

2 లో..

**కేయూ ఎడ్యూకేషన్ :**

కాకతీయ యూనివర్సిటీలో పాలన గాడి తప్పింది. రాష్ట్రంలోనే అతిపెద్ద యూనివర్సిటీగా పేరొందిన కాకతీయ యూనివర్సిటీలో పాలన అస్తవ్యస్తంగా మారింది. యూనివర్సిటీ వీసీ తాటికొంద రమేష్ తీసుకుంటున్న నిర్ణయాలు అత్యంత వివాదాస్పదం అవుతున్నాయి. తన అధికారిన్ని దుర్వినియోగపరుస్తూ యూజీసీ నిబంధనలకు బేఖాతర్ చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో కేయూలో రెండున్నర సంవత్సరాల నుంచి నిరంకుళ పాలన కొనసాగుతుందని కేయూ అధ్యాపకుల సంఘం(అకుట్) అధ్యక్ష కార్యదర్శులు టీ.శ్రీనివాస్, మామిడాల ఇస్తారి గవర్నర్ తమిళిసైకి, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశంకు ఫిర్యాదు కూడా చేశారు.

**వీసీపై పలు ఆరోపణలు**

పీహెచ్‌డీ అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయని, కాల్వీపై కానీ వారికి కూడా డిపార్ట్‌మెంట్లలో సీట్లు ఇచ్చారని వీసి రమేష్‌పై ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఆరోపణలు వెలువెత్తాయి. అలాగే మరికొందరికి రిటన్ టెస్టులో మంచి మార్కులు వచ్చినా పీహెచ్‌డీ ఇంటర్వ్యూలో తక్కువ మార్కులు వేసి సీట్లు రాకుండా చేశారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. ఇదే విషయమై ప్రశ్నించినందుకు పోలీసులతో కొట్టించారంటూ బాధిత విద్యార్థులు కేయూలో టెంట్

## గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ....

# ఘన విజయం

వివరాలు 2 లో..

**సంబురాల్లో మునిగి తేలిన ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ నాయకులు**



**జయశంకర్ భూపాలపల్లి ప్రభాత వార్త**

సింగరేణి కార్మికులు తమ ఓట్ల ద్వారా గుర్తింపు కార్మిక సంఘంగా ఐఎన్‌టీయూసీకి పట్టం కట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకొని అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి అను బంధంగా ఉన్న ఐఎన్‌టీయూసీకే కార్మికులు అందలం ఎక్కించారు. ఎవరెన్ని విధంగా ప్రలోభాలకు గురి చేసినా కానీ కార్మికులు మాత్రం తాము అనుకున్న వారికే ఓట్లు వేశారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ తీర్పు ఏంటో స్పష్టం చేసేశారు... బుధవారం 11 ఏరియాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగగా... రాత్రి 7 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. సింగరేణి ఇల్లెందు ఏరియాలో 46 ఓట్ల మెజార్టీతో ఐఎన్‌టీయూసీ విజయం సాధించింది.

## మత్తు పదార్థాల రహిత కమిషనరేట్

# మనందరి లక్ష్యం

వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా



16లో..

# అస్తవ్యస్తం

### మొదటి పేజీ తరువాయి

వేసి నెల రోజుల పాటు ఆందోళన చేశారు. వీరికి న్యాయం చేస్తామని అప్పటి మంత్రి కేటీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హామీ కూడా ఇచ్చారు. కానీ, ఇప్పటి వరకు ఏమీ జరగలేదు.

**న్యాక్ పేరు మీద అక్రమ నియామకాలు**

ప్రభుత్వ అనుమతి తీసుకోకుండానే యూనివర్సిటీలో న్యాక్ పేరు మీద 16 మందిని అడ్జంట్ ఫ్యాకల్టీ నియమించారని ఆరోపణలు ఉన్నాయి. యూజీసీ నిబందనల ప్రకారం అడ్జంట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్య ర్థులను ఎంపిక చేయడానికి ఐదుగురు సభ్యు లతో సెలక్షన్స్ కమిటీ వేయాలి. ఇలా కాకుండా పాలకమండలీ సమావేశం నిర్వహించి 16 మందిని ఎంపిక చేయడం నింబధనలకు విరుద్ధమని ఆందోళనలు చేశారు.

**పత్తాలేని యాంటీ ర్యాగింగ్ కమిటీ**

కేయూలో రెండు మూడేళ్లుగా యాంటీ ర్యాగింగ్ కమిటీలను నియమించలేదు. ఈ క్రమంలో యూనవరిటీలో ర్యాగింగ్ చాపకింద నీరులా సాగుతోంది. ఈ నెల 18న కామర్స్ విభాగంలో సీనియర్ విద్యార్థినులు హాస్టల్‌లో జూనియర్లను ర్యాగింగ్ చేస్తున్నట్లు ఓ బాధిత విద్యార్థిని అధికారులకు ఫిర్యాదు చేసింది. దీంతో విచారణ జరిపిన ప్రొఫెసర్ల బృందం రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావుకు నివేదక సమర్పించారు. దీంతో 28 మంది విద్యార్థినులను వారం రోజుల పాటు హాస్టల్ నుంచి సస్పెండ్ చేశారు. ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం లేపింది. యూనివర్సిటీ చరిత్రలోనే ఇంత మంది సస్పెండ్ చేయడం ఇదే మొదటి సారి. అధికారుల అలసత్వంతో ర్యాగింగ్ కమిటీలు వేయక



పోవడంతో యూనివర్సిటీ పరువు పోయిందని పలువురు మేధవులు ఆవేదన వ్యక్తం చేశారు.


**తన వాళ్లతో భర్తీ చేసేందుకు..**

రెండున్నరేళ్లుగా ఒక్క పార్ట్ టైం లెక్చరర్ పోస్టును భర్తీ చేయని వీసీ,, తీరా సర్కారు మారాక నోటిఫికేషన్ ఇచ్చేందుకు చర్యలు ప్రారంభించడంపై అనుమానాలు మొదలయ్యాయి. కేవలం తమ స్కాలర్లు, తమ వర్గపు ప్రొఫెసర్లను రిక్రూట్ చేసుకునేందుకే పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేశారనే ఆరోపణలు విన వస్తున్నాయి. వీసీ పదవీ కాలం 2024మేతో ముగి యనుంది. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు పదవీ విరమణకు ఆరునెలల ముందు నుంచే విధాన, అభివృద్ధి పరమైన నిర్ణయాలే కాకుండా ఉద్యోగాల భర్తీ కూడా చేయకూడదు, ఈ నిబంధనలు తుంగలో తొక్కి తన ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థి సంఘాలు, యూనియన్ నాయకులు ఆరోపిస్తున్నారు.

**విద్యార్థులు లేకుండానే జాతీయ సెమినార్**

కాకతీయ యూని వర్సిటీలో ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సమావేశాలు కేయూ విద్యార్థులు లేకుండానే నిర్వ హించ నున్నారు. ప్రతిష్టాత్మకంగా జరగ బోతున్న ఈ జాతీయ సెమినార్‌కు దేశంలోని పలు యూనివర్సిటీల నుంచి అతి థులు రాబో తున్నారు. ఈ మంచి అవకాశాన్ని ఉపయో గించుకోవాలని విద్యార్థులు భావించారు. కానీ. ఈనెల 23 నుంచి వారం రోజులు పాటు హాస్టల్, మేస్‌లకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు నిరాశకు గురయ్యారు. పరిశోధనల పట్ల అవగాహన, విషయ పరిజ్ఞానం అందించే జాతీయ సెమినార్‌కు విద్యార్థులు లేకుండా జరపడంపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీసీ, రిజిస్ట్రార్లు తమ ఇష్టానుసారంగా యూనివర్సిటీకి సెలవులు ప్రకటించడంపై వివాదాస్పదంగా మారింది,

**ప్రజావానికి అకుట్ ఫిర్యాదు..**




కాకతీయ యూనివర్సిటీలో గత రెండున్న రెళ్లుగా పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని, అక్రమాలపై విచారణ జరుపాలని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్స్(అకుట్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మామిడాల ఇస్తారి రాష్ట్ర ఉన్నత విద్యా కార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని గత శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. అదే రోజు తెలంగాణ జన సమితీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాన్ని కలిసి యూనివర్సిటీ సమస్యలపై వివరించామని తెలిపారు. అలాగే హైదరాబాద్ ప్రజావాణిలో కూడా కేయూలో జరిగిన అక్రమాలు, సమ స్యలపై ఫిర్యాదు చేశామని చెప్పారు.

# సమర్ధవంతంగా వార్డు సభలు నిర్వహించండి

### మొదటి పేజీ తరువాయి

*ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్*

నగరంలో వార్డు సభలు సమర్ధవంతంగా నిర్వహించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులకు, సిబ్బందికి దిశా నిర్ధేశం



చేశారు. బుధవారం వరంగల్ ఐఎంఎ హాల్‌లో బల్దియా అధికారులకు సిబ్బందికి వార్డు సభల సమర్ధ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని పటిష్ట నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమాన్ని బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్లలో షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు దరఖాస్తుల స్వీకరణ రెండు షిఫ్టుల్లో (ఉదయ 8 నుంచి 12 వరకు, మధ్యాహానం 2 నుంచి 6) వరకు ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు కొనసాగుతుందని, ప్రతి ఇంటి నుంచి ఒకే దరఖాస్తు సమ ర్పించాలని అన్నారు. గురువారం ప్రారంభోత్సవం బల్దియా పరిధిలోని హన్మకొండ జిల్ల పరిధిలోని 4 ప్రాంతాలైన 4వ వార్డు పరిధిలోని యాదవ నగర్ కమ్యూనిటీ హాల్, 1వవార్డు పరిధి గుండ్ల సింగారంలోని జిపి ఆఫీస్, 5వ వార్డులోని కొత్తరాజు కమ్యూనిటీ హాల్‌లో వరంగల్ జిల్లా పరిధిలో 4 ప్రాంతాలైన 3వ డివిజన్ పైడిపల్లి పంచాయతీ కార్యా లయంలో, 11వ డివిజన్‌లో బల్దియా ఇండోర్ స్టేడియంలో, 12వ డివిజన్ దేశాయిపేటలోని షాదీఖానాలో, 13వ డివిజన్ శాంతినగర్‌లోని అంబేద్కర్ కమ్యూ నిటీ హాల్‌లో ప్రారంభించడం జరుగు తుంద న్నారు. ఇదే తీరుగా ప్రతిరోజు రెండు జిల్లాలోని వివిధ డివిజన్లలోని 4 ప్రాంతాలైన సూచించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఇందులో ప్రజాప్రతి



నిధులతో పాటు ఉన్నత స్థాయి అధికారులు పాల్గొంటారని, ఈ అవకాశాన్ని బల్దియా వ్యాప్తంగా ప్రజలు సద్వినియోగం చేసుకుని దరఖాస్తులు సమర్పించాలన్నారు. దరఖాస్తుల స్వీకరణకు సంబంధించి సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. అన్ని డివిజన్లలో 6 రోజుల పాటు దరఖాస్తులు స్వీక రించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్య క్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కృష్ణారావు, సిఎంహెచ్ఓ డా.రాజేష్, అడిషనల్ డైరెక్టర్ వెంకన్న, బయాలజిస్టు మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్‌లు కృష్ణారెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పూడూర్ మండల
# సాధన కమిటీ సమావేశం

**పూడూర్ మండల సాధన కమిటీ కన్వీనర్‌గా బం**

**డ రవీంధర్‌రెడ్డి**

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*

కొడిమ్యాల మండలంలోని పూడూర్ గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం పూడూర్ గ్రామంతో పాటు పరిసర గ్రామాలు అనగా గౌరపురం, నరసింహులపల్లి, అప్పారావుపేట, తురక కాశీనగర్ నమిలికొండ, శ్రీరాములపల్లి, తిపాయపల్లి, నల్లగొండ, చెప్యాల 10 గ్రామాలతో కలిపి పూడూర్ మండల కేంద్రంగా నూతనంగా మండల ఏర్పాటు చేయాలని కోరుతూ 10 గ్రామాల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల వివిధ పార్టీల ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో పలువురు మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కొరకు పూడూర్ మండల కేంద్రం ఏర్పాటు చేయాలని పలువురు కోరడం జరిగింది. అనంతరం మండల సాధన జెఎసి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్‌గా బండ రవీంధర్‌రెడ్డి, యూత్ కన్వీనర్‌గా కునవేణి రాజశేఖర్, లతో పాటు పలువురు సభ్యులను ఎన్నుకున్నారు. ఇట్టి

# ప్రజాపాలన షురూ...

### మొదటి పేజీ తరువాయి



నేటి నుండి జనవరి 6 వరకు ఆరు గ్యారంటీల ఉమ్మడి దరఖాస్తు ఫారాలను అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు ఆయా గ్రామ సచివలయాల్లోనే ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులను ఎమ్మెల్యేలను ఉన్నతాధికారులను ఆదేశించిన విషయం విధీతమే. కాగా ఆయా జిల్లాల ఇంచార్జి మంత్రుల నేతృత్వంలో ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు, పట్టణాలతో పాటు పల్లెలకు ఇంచార్జిలను నియమించారు. వారం రోజుల పాటు దరఖాస్తుల స్వీకరణ జరుగనుంది. స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించి ఆరు గ్యారంటీలలో ఒక్కొక్కటిగా అమలు చేసే యోచనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దూకుడు పెంచింది. కాగా ఏడాది లోపు టీఎసీనఎస్సీ ద్వారా రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేసింది. దీంతో తెలంగాణలో ఉన్న నిరుద్యోగులు ఆయా శాఖల ఉద్యోగాలపై ఆశలు పెట్టుకున్నారు. తమ ఆశలు నెరవేరుతాయనే ఆశాభావం నిరుద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా పథకం క్రింద కొన్ని చేర్పులు మార్పులు చేస్తూ రైతుబందు పథకాన్ని పకడ్బందీగా అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రచిస్తుంది. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

# విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు నడపాలి

**ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మనువాద నందు**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఎబివిపి జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మనువాద నందు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు బస్సుల వల్ల సమస్యలు ఎదురుకుంటున్నారన్నారు. బస్సులు సమయానికి రాక కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, అదే విధంగా సామార్థ్యానికి మించి ప్రయాణికులు విద్యార్థులు ప్రయాణం చేస్తున్నారని అన్నారు. దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని, విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల కళాశాల సమయం దృష్టిలో పెట్టుకొని సరైన సమయానికి బస్సులు నడపాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా సామార్థ్యానికి మించిన ప్రయాణం చేస్తున్నారని అందుకు గాను బస్సుల సంఖ్య పెంచాలని లేదా విద్యార్థులకు ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యాక్షుడు పంచాల వికాస్, నరేంద్ర, నితిన్‌లు పాల్గొన్నారు.

# గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ఘన విజయం...

అదే విధంగా కొత్తగూడెం ఏరియాలో కూడా ఐఎన్టీయూసీ విజయం సాధించింది. దీంతో హెడ్డాఫీస్ వద్ద నాయకులు సంబురాలు జరుపకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫోన్‌లో సమాచారం తెలుసుకొని నాయకులు, కాంగ్రెస్ నాయకులను అభినందించారు. రంగులు చల్లుకొని బాణసంచాలు కాల్చి వేడుకలు నిర్వహించారు. జై కాంగ్రెస్... జైజై ఐఎన్‌టీయూసీ అంటూ నినదించారు.

– సంబురాల్లో మునిగి తేలిన ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ నాయకులు

అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయం ప్రధాన గేటు వద్ద బాణసంచా కాలుస్తూ నృత్యాలు చేస్తూ ఐఎన్‌టీయూసీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజన్, డాక్టర్ శంకర్ నాయక్, ముప్పాని సోమిరెడ్డి, మల్లంపాటి ప్రభాకర్, బందెల విజేందర్, ఎండీ అంజత్‌ఖాన్, ధరావత్ హీరాలాల్, గుండ్రటి భాస్కర్, అభిషేక్, పితంబరం, మహేష్ కుమార్, తూము చౌదరి, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, పెద్దబాబు, చీకటి కార్తీక్, సత్యనారాయణ రెడ్డి, రాము, ఆయుబ్‌ఖాన్, గౌస్, ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతి కార్యదర్శి మృతితో విషాదం

**గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని తీగలవేణి గ్రామపంచాయతి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రామగిరి శ్రీనివాస్ ఈనెల 26 రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఉద్యోగ వర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన విధులు నిర్వహించిన గ్రామాల్లో పలువురిని విశాదానికి గురిచేసింది. నర్సంపేటకు చెందిన రామగిరి శ్రీనివాస్ పదిహేనేళ్ల క్రితం గూడూరు గ్రామపంచాయతి కార్యదర్శిగా కొన్ని సంవత్సరాలు విధులు నిర్వహించాడు. ఆ తర్వాత అయోధ్యాపురం పంచాయితి కార్యదర్శిగా విధులు నిర్వహించి సంగెం మండలానికి బదిలీపై వెళ్లి అక్కడి నుండి డోర్నకల్, బయ్యారం మండలాల్లో పని చేసారు. ఆ తర్వాత తిరిగి గూడూరు మండలానికి బదిలీపై వచ్చిన శ్రీనివాస్ భూపతిపేట, అప్పరాజుపల్లి గ్రామాలలో పని చేసి ప్రస్తుతం తీగలవేణి పంచాయతి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఈనెల 26 రాత్రి నర్సంపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ తీవ్రంగా గాయపడి మృతి చెందగా ఆ విషయం తెలుసు కున్న



మండల పరిషత్ ఉద్యోగులు, పంచాయతి కార్యదర్శులు, పంచాయతి సిబ్బంది గిగ్భ్రాంతికి గురయ్యారు. కాగా బుధవారం వీరంతా నర్సంపేటకు తరలివెళ్లి శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ కరణ్‌సింగ్‌తో పాటు సిబ్బంది శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల ఖర్చు కింద ప్రభుత్వం ఇచ్చే మొత్తాన్ని వారికి అందజేసారు.

## రోడ్డు ప్రమాదంలో తీగల వేణి గ్రామ కార్యదర్శి మృతి



**నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని తీగలవేణి గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ నర్సంపేట పట్టణ సమీపంలో మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వరంగల్ వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మహేశ్వరం సమీపంలో గురు తెలియని వాహనం ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయం కాగా అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా సమన్వయ సమితి సభ్యులు



**నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిని బుధవారం మహిళా సమన్వయ సమితి సభ్యులు గౌరవపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు రజనీ భారతి, కార్యదర్శి గొర్రె రాధ, ఎస్కె కాజాబి, జాటోతు ఉష, సుంకరనేని జానకి, వజినపెల్లి శారద, కోమటి సరోజన, తక్కెళ్లపల్లి ఉమాదేవి, ఎస్‌కె వహీదా, గోపాలపు పద్మ, వడ్లకొండ స్వరూప, ముత్యాల జ్యోతి, కాజీపేట అనిత, శంకరబోయిన యశోద, సుందరగిరి పుష్పలీల, బొంకూరు హైమా, దాసరి రమణ, చిప్ప మంజుల, మండల కాంతమ్మ, ఒదెల రాజేశ్వరి, పావని, మహిళా సమన్వయ సమితి మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం



**నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

ఇటీవల కాలంలో నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలకు విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మల్లం నవీన్‌ని ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు, ఎంఎస్‌పి వరంగల్ జిల్లా అధ్యక్షులు కల్లపెల్లి ప్రణయ్‌దీప్ మాదిగ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లి శాలువా బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం తమరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటి వీరప్రకాష్, ఏబిఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, శ్రీకాంత్, మనోహర్, ప్రదీప్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పూడికతీత పనులు ప్రారంభం



**నల్లబెల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని గోవిందపూర్‌శివారులో నల్లమట్ మత్తడి నుండి పంట కాల్వల పూడికతీత పనులను ఆయకట్టు రైతులకు రెండో పంటకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో వారి స్పెషల్ గ్రాంట్ నుండి సుమారు 8లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించాలని నర్సంపేట శాసన సభ్యులు మాధవరెడ్డి ఆదేశించడంతో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, ఐబి డీఈ రవి, ఏఈఈ పవిత్ర పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్, నాయకులు పూల్‌సింగ్, ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అజ్మీర తిరుపతి, ఒళ్లే పైడి, చెంచు కుమారస్వామి, బైరి వెంకన్న, నాయకులు సుదర్శన్, రవీందర్‌రావు, మొగిళి వెంకటేశ్వర్లు, అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన కళాకారులు



**నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు టీం లీడర్ నెల్లూట్ల సుమన్ తాళ్ల సునీల్ పడిదం రాజేందర్ యోచన బరిగెల రవీందర్, గాదెపాక బాబు తదితరులు పాల్గొన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. ఆరు గ్యారంటీ పథకాలను పల్లె పల్లెనా ప్రచారం చేసి ప్రజలను చైతన్య పరుస్తామని అన్నారు. టీమ్ లీడర్ నెల్లూట్ల సుమన్, తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, యోచన, బరిగెల రవీందర్, బాబు పాల్గొన్నారు.

## గ్రామాలవారిగా ప్రజాపాలన వివరాలు ఇవే

**చెన్నారావుపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

ప్రజాపాలన కార్యక్రమం మండలంలోని గ్రామాల వారిగా నిర్వహించే తేదిల వివరాలను ఎంపిడివో భారతి వెల్లడించారు. ఈ నెల 28న అమీనాబాద్ ఉప్పరపల్లి, కోనాపురం, కాల్‌నాయక్‌తండా అలాగే 29న పాపయ్యపేట, జీడిగడ్డతండా, ఖాదర్‌పేట, గొల్లపల్లి, 30న బోజర్వ్, అక్కల్‌చెడ, లింగగిరి అలాగే జనవరి 2న అమృతండా, ధర్మతండా, జల్లి, కందిగడ్డతండా, 3న బోడమాణిక్యతండా, తోపనగడ్డతండా, శంకరం తండా, బాపునగర్, పదహారుచింతల్‌తండా, నాలుగున పుల్లయ్యబోడు తండా, లింగాపురం, చెరువుకొమ్ముతండా, అమృతండా, 5న జోజిపేట నారాయణతండా, సూర్యపేటతండా, గొల్లబామతండా, పత్తినాయక్‌తండా, 6న ఎల్లాయిగూడెం, చెన్నారావుపేట, తిమ్మరాయినిపహాడ్ గ్రామాల వారిగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 8 నుండి 12గంటల వరకు తిరిగి 2 నుండి 6గంటల వరకు నిర్వహించాలని ఎంపిడివో పేర్కొన్నారు. ఇందుకు పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉంటూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.

## నేరాలు-దారుణాలు

## పురుగులమందు తాగి ఆత్మహత్య



**గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని రాళ్లవాగు దస్రుతండాకు చెందిన బాదావత్ ఈరమ్మ (49) బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. తండా వాసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఈరమ్మ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో భాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందుతోంది. ఇటీవల శస్త్రచికిత్స కూడా చేయించుకున్న ఈరమ్మ శారీరకభాధలను భరించలేక ఇంట్లో పురుగులమందు తాగిందని, వెంటనే చికిత్సకై ఆసుపత్రికి తరలించగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు చెప్పారని తండావాసులు తెలిపారు. కాగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు గూడూరు పోలీసులు తెలిపారు.

## నేతకాని కులస్థులు ఐకమత్యంతో ముందుకు సాగాలి

**-బిజేపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడీ బాలారెడ్డి**



**కాటారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

నేతకాని కులస్థులు ఐకమత్యంతో ముందుకు సాగాలని బిజేపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడీ బాలారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కాటారం మండలకేంద్రంలోని నేతకాని కులసంఘ నాయకులతో బాలారెడ్డి కలిసి మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో నేతకాని కులానికి చెందిన నేతకాని ఓటర్లు 2.5లక్షల ఓట్లు కలిగి ఉన్నారని, నేతకాని కులస్థులు ఐకమత్యంతో ముందుకెళ్లాలని అన్నారు. నేతకాని కులస్థులను బిజేపి అధిష్టానం గుర్తించి పెద్దపల్లి పార్లమెంట్‌కు బిజేపి పార్టీ నుండి పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరారు. నేతకాని కులస్థులు రాజకీయంగా ఎదుగుదలకు బిజేపి పార్టీ సహకరించాలని అన్నారు. నేతకానీలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఉపకులాల అధ్యక్షులు కామర లక్ష్మణ్ నేతకాని, నాయకులు కొండగోర్ల గట్టయ్య, దుర్గం తిరుపతి, కొండగోర్ల అర్జున్, కోండగోర్ల రవి, బాడిశ సమ్మయ్య, గంట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



**మహముత్తారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మహముత్తారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు మంజూరైన 61చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య హజరయ్యారు. ఈకార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, నాయబ్ తాసీల్దార్ సందీప్, నర్సింగాపూర్ సర్పంచ్ లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్ రావు -నేటి నుండి 6వరకు గ్రామాల్లో గ్రామ సభలు -అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి. -మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు**



మహాముత్తారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నేటి నుండి నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్ రావు, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు నేటి నుండి జరుపనున్న ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు మండల ప్రత్యేకాది కారి వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం చేపట్టేటువంటి ప్రజాపాలన కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని అన్నారు. నేడు మండలంలోని ప్రేంనగర్, సింగంపల్లి, రెడ్డిపల్లి, వజినేపల్లి, మహబూబ్‌పల్లి గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. గ్రామసభలో టెంట్, మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. అనంతరం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడారు. నేటి నుండి జనవరి 6వరకు గ్రామంలో దరఖాస్తులు స్వీకరించబడుతాయని చెప్పారు. నిర్ణయించిన స్థలంలో గ్రామపంచాయతీ సిబ్బంది కౌంటర్‌లలో ఉచితంగా దరఖాస్తులు సరఫరా చేస్తారని తెలిపారు. ఏ దరఖాస్తు చేసినా ఆధార్‌కార్డు, తెల్లరేషన్ కార్డు జిరాక్స్ కాపీ తప్పనిసరిగా జత చేయాలన్నారు. ఒక కుటుంబానికి ఒకే దరఖాస్తు సమర్పించాలన్నారు. మహాలక్ష్మీ పథకం కొరకు గ్యాస్ కనెక్షన్ నెంబర్, సరఫరా చేసే కంపెనీ పేరు, సంవత్సరానికి ఎన్ని సిలిండర్లు వాడుతున్నారు అనే వివరాలు కావాలన్నారు. రైతు భరోసా పథకం కొరకు రైతు అయితే పట్టాదారు పాస్ పుస్తకం నెంబర్లు సాగు చేస్తున్న భూమి విస్తీర్ణం, సర్వే నంబర్లు కావాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు కొరకు ఆధార్‌కార్డు, తెల్ల రేషన్ కార్డు కావాలని తెలిపారు. అమరవీరుల కుటుంబం అయితే అమరవీరుల పేరు, అమరులైన సంవత్సరం, యఫ్ఐఆర్ నెంబర్, డెత్ సర్టిఫికెట్ నెంబర్ కావాలన్నారు. ఉద్యమకారులైతే ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళితే జైలు పేరు స్థలం శిక్ష, శిక్షకాలం వివరాలు తెలుపాలన్నారు. గృహజ్యోతి పథకం కొరకు నెలకు ఎన్ని యూనిట్‌లు వాడుతున్నారు. 100,200 ఆపైన గృహ వినియోగం విద్యుత్ మీటరు కనెక్షన్ నెంబర్ కావాలన్నారు. చేయూత పథకం కొరకు పింఛన్ వచ్చే వారు అవసరం లేదన్నారు. వికలాంగులు అయితే సదరన్ సర్టిఫికెట్ సంఖ్య కావాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు పైన తెలిపిన వివరాలు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలని గ్రామాల్లో ప్రచారం చేయాలని సూచించారు. బుధవారం రాత్రి నుండే గ్రామంలో దండోరా ద్వారా టాంటాం వేయించాలన్నారు. దరఖాస్తులు స్వీకరించు స్థలంలో టెంట్, కుర్చీలు, టేబుల్‌లు, మంచినీరు ఏర్పాటు చేయాలన్నారు. కౌంటర్ సిబ్బందికి భోజన వసతి కల్పించాలన్నారు. ఉదయం 8గంటల లోపు కౌంటర్లో కేటాయించిన సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. ఎవరు ఏదరఖాస్తు ఇచ్చినా తీసుకోవాలన్నారు. ప్రతి కౌంటర్‌లో స్వీకరించినా దరఖాస్తులు ఒక రిజిష్టర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు దరఖాస్తులు స్కాన్ చేసి సేవ్ చేయాలన్నారు. సాయంత్రం 4గంటల లోపు ఎన్ని దరఖాస్తులు వచ్చినది రిపోర్ట్ యంపిడిఒకు రిపోర్ట్ చేయాలన్నారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు పూర్తి బాధ్యత వహించాలన్నారు. పైన తెలిపిన సూచనలు పాటించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యక్రమం దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. ఈకార్యక్రమంలో తాసీల్దార్ డి.శ్రీనివాసరావు, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాస్ రావు, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహనా సదస్సు

**-కాటారంలో ఐదు గ్యారంటీలపై అధికారులకు అవగాహన**




కాటారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తంలో భాగంగా ఐదు గ్యారంటీలపై బుధవారం కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం 10:30నిమిషాలకు కార్యాలయంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు తెలంగాణ ప్రభుత్వం నేటి నుండి జనవరి 6వరకు మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకముల కొరకు ప్రతి గ్రామ పంచాయతీ యందు గ్రామసభ, దరఖాస్తు స్వీకరణ కోసం ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రెవెన్యూ డివిజన్ అధికారి నారాయణపాల్గొన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, మండల ప్రత్యేకాధికారి సంజీవ రావు, మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య, తాసీల్దార్ నాగ రాజు, కాటారం డిఎస్పీ గద్దం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్‌రావు, ఎస్ఐ మ్యాక అభినవ్, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, టీమ్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి

**-డిఆర్‌డిఏ పీడి, మండల ప్రత్యేకాధికారి పురుషోత్తం**

గణపురం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి, డిఆర్‌డిఏ పీడి పురుషోత్తం అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో యంపిడిఓ డాక్టర్ లెక్కల అరుంధతి అధ్యక్షతన గ్రామస్థాయి ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా సాయిని సతీష్ కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. మండలంలోని పరుశురాంపల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఉదయం 9గంటలకి ప్రారంభించి మండలంలోని ధర్మరావుపేటతో పాటు మండలకేంద్రంలో జరిగే ప్రజాపాలన కార్యక్రమానికి హాజరౌతారని వారు వివరించారు. మండల యూనిట్‌గా యంపిడిఓ అరుంధతి, తాసీల్దార్ సాయిని సతీష్ కుమార్, నాయబ్ తాసీల్దార్ వినయ్ కుమార్, మండల వ్యవసాయాధికారి దేశబోయిన ఐలయ్య, చెల్పూర్ పశువైద్యాధికారి పవన్‌కుమార్ రెడ్డిలు మండల స్థాయి కమిటీగా వ్యవహరిస్తారని తెలిపారు. గ్రామాలలో నిర్వహించే కార్యక్రమానికి గ్రామస్థాయి ప్రత్యేక అధికారి ఆయా గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్, ఇతర శాఖల నుండి ఎంపిక చేసిన అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి గ్రామంలో 120కుటుంబాలకు సంబంధించి ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేశామని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆరు పథకాలకు సంబంధించిన అన్నింటికీ ఒకే దరఖాస్తు ఉంటుందని తెలిపారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ప్రతులను అందించాలని, రేషన్‌కార్డు లేని కుటుంబాల వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, నిర్దేశించిన దరఖాస్తు ఫారంలో రేషన్‌కార్డు నంబర్ అడిగిన చోట ఖాళీగా ఉంచాలని వారు సూచించారు. ప్రతి దరఖాస్తుదారుడు అందించిన దరఖాస్తు ఫారంలోని వివరాలను బాధ్యతగా రికార్డు చేస్తారని ఎవరూ ఎలాంటి అపోహలకు, ఆందోళనకు గురికావద్దని వారన్నారు. కార్యక్రమంలో యంపిడిఓ డాక్టర్ లెక్కల అరుంధతి, తాసీల్దార్ సాయిని సతీష్ కుమార్, ఎస్సై మచ్చ సాంభమూర్తి, మండల వ్యవసాయాధికారి దేశబోయిన ఐలయ్య, ఏఈఓలు మౌనిక, ప్రణయ్, సోనీ, పశు వైద్యాధికారులు శ్రీకాంత్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి ఉమ్మల్ల విజేందర్, ముక్కెర హేమంత్, పుప్పాల శ్రీకాంత్, నవీన్, సాయిని రమేష్, శ్రావణి, నాగమణి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.



## ప్రయివేటు వాహనాల యూనియన్ ఆధ్వర్యంలో రాస్తారోకో



చిట్యాల, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ప్రయివేటు వాహనదారుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఆదర్శ ఆటో, జీప్ యూనియన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో బుధవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్షులు మాసు రాజయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సులలో ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకంలో మహిళలకు ఉచిత పథకాన్ని రద్దు చేయాలని కోరారు. బస్సులలో ఉచిత ప్రయాణం వల్ల ప్రయివేటు వాహనాల యాజమానులు కూలీ రాక రోడ్డు పాలయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మహాలక్ష్మీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆటో క్యాబ్ యాజమానులకు నెలకు రూ.10వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ప్రయివేటు వాహనాల డ్రైవర్లు అన్నం రఘు, ఓదెల శ్రీమరి, గిన్నారపు రాజ్ కుమార్, మహేష్, గుర్రం భద్రయ్య, పిట్టల రవి, బండి సారంగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను విజయవంతం చేయాలి

**-జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ**

చిట్యాల, డిసెంబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు నేటి నుండి జనవరి 6వరకు ప్రజాపాలన పథకాలను సమర్థవంతంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి, జడ్పీసిఈఓ విజయలక్ష్మీ కోరారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ



పంచాయతీ ప్రత్యేక అధికారులకు ప్రజాపాలన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి, జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలనలో సంక్షేమ పథకాలు అభయహస్తం, మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, యువ వికాసం, ఆరు పథకాలకు అర్హులైన వారందరి దరఖాస్తులను స్వీకరించి పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో చిట్యాల యంపిడిఓ వి.రామయ్య, తాసీల్దార్ సుమన్, ఎస్సై రమేష్, యంపిఒ రామకృష్ణ, పిఆర్ ఏఈ రవికుమార్, మండల అధికారులు పాల్గొన్నారు.

# ఆక్రమణదారులదే రాజ్యం

-అక్రమాలకు హద్దు లేదు... పాలకులకు చిత్తశుద్ది లేదు -మున్సిపల్ స్థలాలు కబ్జా

-ఆక్రమణలతో ట్రాఫిక్ ఇక్కట్లు -రోడ్డు కాలవలపై స్థలాలపై అక్రమ నిర్మాణాలు

-టౌన్‌ప్లానింగ్ అధికారి ఉన్నారా..? -పెచ్చివిలుతున్న అక్రమాలతో అవస్థలు



**పరకాల- ప్రభాతవార్త:**
కోట్ల రూపాయల విలువ చేసే మున్సిపల్ రోడ్డు, కాలువ స్థలాలపై కొందరు కబ్జాదారులు కన్నేసి ఎవరికి వారుగా ఆక్రమించుకుపోతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో వివిధ రకాల వ్యాపారాల కోసం అద్దె గదులు, ఖాళీ స్థలాలు తీసుకోవాలంటే అధిక మొత్తంలో నగదు చెల్లించాల్సి వస్తోంది. దీంతో కబ్జాదారుల కన్ను మున్సిపల్, ఆర్అండ్‌బి డ్రైనేజీ కాలువ స్థలాలపై పడుతూ కనిపించిన జాగా అంతా ఆక్రమించుకుపోతున్నారు. పరకాల పట్టణంలో ప్రధానంగా సుమారు వంద అడుగుల వెడల్పు కలిగిన పరకాల- హుజురాబాద్‌కు వెళ్లే రహదారిని పలువురు దర్జాగా ఆక్రమించి రోడ్డు స్థలాలలో వ్యాపారాలు సాగిస్తున్నారు. అలాగే కాలువ స్థలాలను సైతం ఆక్రమించి నిర్మాణాలను చేపడుతున్నారు. మరికొందరు ఆక్రమించిన స్థలాలో షెడ్లు ఏర్పాటు చేసి అద్దెలకు ఇస్తూ నెలసరిగా వేలకు వేలు సంపాదిస్తున్నారు. సుమారు 50వేలకు పైగా జనాభ కలిగిన పరకాల మున్సిపల్ రోడ్డు స్థలాలు ఆక్రమణకు గురి కావడం వల్ల ప్రజలు ప్రతినిత్యం ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కోక తప్పడం లేదు. పలు సందర్భాలలో ఆక్రమణలపై అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రజల విన్నపాలను బుట్టదాఖలు చేస్తూ కబ్జాదారులకే మద్దతు పలుకుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. జయ థియేటర్ వెళ్లే రహదారికి ఇరు పక్కల చాలా వరకు ఆక్రమణలు ఉన్నప్పటికి అధికారులు మౌనం దాల్చడం వెనుక ఏ రహస్యం దాగి ఉందన్న వాదనలు ఉన్నాయి. మున్సిపల్ పరిధిలో విలువైన స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరిపి చర్యలు తీసుకోవాల్సిన టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు ఆక్రమణలపై దృష్టిపెట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇకపోతే మున్సిపాలిటిలో ఎన్నో భవనాలు టౌన్ ప్లానింగ్ అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి సైతం గండి కొడుతున్న పరిస్థితులు ఉన్నా అధికారుల మౌనం వెనుక ఏ ఒప్పందాలు దిగి ఉన్నాయోనన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెల్లంపల్లి రహదారికి ఇరుపక్కల రోడ్డు స్థలాలు ఆక్రమించి డబ్బాలు నిర్మించి ఉన్నాయి. ఆ ఆక్రమణలు తొలగించకపోవడంతో పలు విమర్శలకు తావిస్తోంది.

**ఆక్రమణదారులకు ఎన్‌వోసీలా...**
మున్సిపాలిటీలో విలువైన మున్సిపల్, రహదారి, కాలువ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేసి వ్యాపారాల కోసం పలు గదులను అద్దెలకు ఇస్తున్నారు. ఆ గదులకు విద్యుత్ సరఫరా ఇవ్వడం కోసం మున్సిపాలిటీ నుండి ఎన్‌ఓసీలు ఇస్తున్న తీరుపై విమర్శలు ఉన్నాయి. అన్ని పత్రాలు సక్రమంగా ఎన్‌వోసి ఇచ్చేందుకు అనేక రకాల కొర్రీలు పెట్టే అధికారులు ఆక్రమణ దారులకు ఎన్‌వోసీలు ఇచ్చి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసే విధంగా సహకారం అందించడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే పట్టణంలో అక్రమణ దారులదే రాజ్యంగా మారిందని ప్రజలు బాహాటంగా విమర్శలు చేస్తున్న అధికారులు మన్నుతిన్న పాముల్లా మౌనం దాల్చడం వెనుక అమ్యామ్యాలే కారణమన్నట్లు తెలుస్తోంది.




## అర్థశ్త్రాస విభాగంలో మాకల గాంధీకి డాక్టరేట్



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 27 ప్రభాతవార్త :**
కేయూకు చెందిన మాకల గాంధీకి పరీక్షల నియంత్రణ అధికారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ మాకల గాంధీ 'ఇంపాక్ట్ ఆఫ్ డెయిరీ ఫామింగ్ ఇన్ జనరేషన్ ఆఫ్ ఇన్కమ్ ఏ స్టడీ ఇన్ రూరల్ తెలంగాణ ఏరియా" అనే సిద్ధాంత గ్రంథాన్ని ఆచార్య ఎం.పుష్పలీల పర్యవేక్షణలో పూర్తిచేశారు. ఖమ్మం జిల్లా వైరా మండలం అష్ణగుర్తి గ్రామానికి చెందిన డాక్టర్ మేకల గాంధీని విద్యార్థులు స్కాలర్లు అధ్యాపకులు అభినందించారు.

## తెలుగు విభాగంలో వెంకటేశ్వర్లుకు డాక్టరేట్



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 27 ప్రభాతవార్త :**
కాకతీయ యూనివర్శిటీ తెలుగు విభాగానికి చెందిన మూడ్ వెంకటేశ్వర్లుకు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ మూడ్ వెంకటేశ్వర్లు "వరంగల్ జిల్లా గిరిజన సాహిత్య సాంస్కృతిక అణుశీలన అనే సిద్ధాంత గ్రంథాన్ని ఆచార్య పి.వెంక టేశ్వర్లు పర్యవేక్షణలో పూర్తిచేశారు. డాక్టర్ మూడ్ వెంకటేశ్వర్లును విద్యార్థులు స్కాలర్లు అధ్యాపకులు అభినందించారు.

## దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ఫేస్ త్రి కార్మికుల తొలగింపు అక్రమం



**ప్రభాతవార్త-బాలసముద్రం:**
దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో ఫేస్ త్రి ప్యాకెజీ కింద పనిచేస్తున్న ధర్మసాగర్ పంప్ హౌస్ కార్మికులను విధుల నుండి తొలగించడం అక్రమమని భారత కార్మిక సంఘాల సమైక్య(ఇఫ్టియు) తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు కొత్తపల్లి రవి ఆరోపించారు. దర్మసాగర్ పంప్ హౌస్‌లో పని చేస్తున్న 14 మంది కార్మికులను రకరకాల పేర్లతో గత కొంతకాలంగా తొలగించారని, వారిని వెంటనే విదుల్లోకి తీసుకోమని జాయింట్ లేబర్ కమిషనర్(జెసిఎల్) సూచన చేసిన కూడా మెగా ఇన్స్రక్చర్ కంపెనీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకోవడం, 8 గంటల పనిని అమలు చేయాలని కోరడటం, పని భారాన్ని తగ్గించటానికి నిబంధనల మేరకు కార్మికులను నియమించాలని కోరటం, ఇతర పంప్ హౌస్‌లకు ఇష్టానుసారంగా పంపడం లాంటి చర్యలు వద్దని కోరిన కార్మికులను గత 6 నెలల నుండి విధుల నుంచి తొలగించడం సరికాదని రవి అన్నారు. బుధవారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ మీటింగ్ కోసమని నీటిపారుదల శాఖ అధికారులు, మెగా కంపెనీ ప్రతినిధులు రాకపోయేసరికి వచ్చిన కార్మికులకు మరోసారి తీవ్ర నిరాశ ఎదురైందని తెలంగాణ ప్రగతిశీల దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గంటే శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లిపాక శ్రీను, గోనెల చంటి, కన్నబోయిన రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ హాకి జట్టు కేప్టెన్‌గా బొట్ల వరుణ్‌తేజ్



**పరకాల, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
పరకాల పట్టణానికి చెందిన బొట్ల వరణ్‌తేజ్ కేయూలో బిటెక్ చదువుతున్నాడు. ఆయన కేయూ హాకీ జట్టుకు కేప్టెన్‌గా నియమితుల య్యారు. తమిళ రాష్ట్రంలోని భారతి దాసన్ యూనివర్సిటిలో ఈ నెల 30 వరకు నిర్వహించే సౌత్ జోన్ సెంటర్ పురుషుల హాకి క్రీడలు కాకతీయ యూనివర్సిటి నుంచి పురుషుల హాకి జట్టుకు కేప్టెన్‌గా వ్యవహరి ంచనున్నారు. ఈ నెల 25న నిర్వహించిన క్రీడల్లో విజయం సాధించారు. ఆయన విజయం పట్ల పరకాలకు చెందిన పలువురు అభినందనలు తెలిపారు. తల్లదండ్రులు, బొట్ల స్వామి సునిత హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ క్రీడాలను ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



**ప్రభాతవార్త-సుబేదారి:**
హనుమకొండ జిఎన్ఎస్ గ్రౌండ్‌లో జరిగిన 6వ రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ క్రీడాలను గ్రంథాలయ చైర్మన్ అజిజ్‌ఖాన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ ఒక ప్రధాన అంతర్జాతీయ క్రీడా ఈవెంట్. శారీరక వైకల్యాలు గల క్రీడాకారులు ఈ గేమ్స్‌లో పాల్గొంటారు. ఇందు చలనశీల వైకల్యాలు, అంగచ్ఛేదం, అంధత్వం, పక్షవాతం గల ఆటగాళ్లు ఉంటారు. వీటిలో శీతాకాలం, వేసవి పారాలలింపిక్ గేమ్స్ అని ఉన్నాయి. పారాలింపిక్ క్రీడలు ఒలింపిక్ క్రీడలకు సమాంతరంగా నిర్వహించబడతాయి. ఏవోసి గుర్తింపు పొందిన స్పెషల్ ఒలింపిక్స్ వరల్డ్ గేమ్స్‌లో ముధో వైకల్యం వారు ఉన్నారు. 1924 నుండి జరిగిన డెఫ్లింపిక్స్, దివ్యాంగులు చెవిటి, క్రీడాకారులకు మాత్రమే ప్రత్యేకం. ఈ కార్యక్రమంలో డివైఎస్‌వో అశోక్ కుమార్, నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సృజనకాంత్, పారా అథ్లెటిక్స్ అధ్యక్షులు కాల్వ అనిల్, సెక్రటరీ ప్రశాంత్, జిల్లా అధ్యక్షులు రమాదేవి, సెక్రెటరీ సంతోష్ పాల్గొన్నారు.

## హిందు ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**పర్వతగిరి, డిసెంబర్ 27, ప్రభాతవార్త**
పర్వతగిరి మండల కేంద్రంలోని కల్లెడ బూరుగుమల్ల గ్రామాల మధ్యన నిర్మాణములో ఉన్న బైరవ ఆంజనేయస్వామి గుట్టపై రోజు రాత్రి సమయంలో అన్యమతస్తులు వేసిన సిలువు గుర్తుల కారణంగా హిందు వులు మేలుకోండి అంటూ బూరవుని గుట్ట దగ్గర నుండి హనుమాన్ భక్తులు అయ్యప్ప భక్తులు హిందూ బంధువులు ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైకు ర్యాలీగా పర్వతగిరి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా చేసి పర్వతగిరి పీస్‌లో ఉన్నతాధికారికి వినతిపత్రం అందించారు. సిల్వ గుర్తులు వేసి దోషలను గుర్తించి అరెస్టు చేయాలని ఇట్టి చర్యపై తీవ్రంగా ఖండిసూత ఈ ర్యాలీలో హిందు బంధవులు మాట్లాడుతూ హిందువులా మనోభావాలు దెబ్బతీసేలా చేసినా వాళ్లను వాళ్లను వదిలేది లేదు. దీన్ని మీద విచారణ చేసి వెంటనే దోషులను పట్టుకొని వాళ్లమీద చట్టరిత్యా చర్య తీసుకోవాలని మళ్లి ఇలాంటి ర్యలు జరగకుండా చూడాలని హిందువుల దేవాలయం మీద దృష్టిపెట్టి అన్యామతస్తులు కక్ష్యపూరిత పనులు మానుకోవాలని, తెలియచేస్తున్నాము. బొప్పిడి ప్రతాప్‌రెడ్డి, గుండెల్లి రంజిత్, పోలోజు శ్రీనుచారి, రెడ్డి, వెంకటస్వామి, రాజేస్గారు, బాసాని సత్యం, రాము, రజినీకాంత్ తదితరులు హాజరయ్యారు.

## సౌత్ వెస్ట్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ అథ్లెటిక్ జట్టు ఎంపిక



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 27 ప్రభాతవార్త :**
కేయూలోని వివిధ కాలేజీలకు చెందిన క్రీడాకారులను సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్నెట్ యూనివర్శిటీ అథ్లెటిక్ జట్టును ఎంపిక చేశామని క్రీడాకార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ క్రీడాకారులు టీఎన్‌పీఈఎస్ యూనివర్శిటీ చెన్నైలో జరిగే క్రీడల్లో పాల్గొంటారని వారన్నారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 24మంది డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 27 ప్రభాతవార్త :**
కేయూ పరిధిలోని డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 24మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో ఆదిలాబాద్ జిల్లాలో 17మంది ఖమ్మంలో ఐదుగురు, వరంగల్‌లో ఇద్దరు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమలదేవి తెలిపారు.

# కలెక్టరేట్లో.. కసువు..!

## -చెత్తకు నిలయంగా మారుతున్న కలెక్టర్ కార్యాలయం
## -చీఫ్ ఇంజనీర్(ఇరిగేషన్) కార్యాలయంలో పరిశుభ్రత పాటించడంలో అధికారులు విఫలం
## -పరిసరాలలో పారిశుధ్యంపై ప్రజలు పెదవి విరుపు

**ములుగు ప్రభాతవార్త, డిసెంబర్ 27:** పరిసరాల పరిశుభ్రత ప్రజలకి ఆదర్శంగా నిలవాల్సిన పలు ప్రభుత్వ శాఖలు తమ కార్యాలయాల పరిసరాలలో పరిశుభ్రత వాతావరణం కల్పించడంలో విఫలం అవుతున్నారని, ప్రభుత్వ మారిన అధికారుల పనితీరు మారలేదని ప్రజలు అంటున్నారు. గత ప్రభుత్వంలో తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ, తాము ఆడిందే ఆటగా, పాడిందే పాటగా ప్రవర్తించిన అధికారులు ప్రభుత్వం మారిన ఇకనైనా తమ తీరు మార్చుకొని తమ తమ శాఖలకు సంబంధించి మెరుగైన పనితీరు కనబరుస్తారన్న ప్రజల ఆశలు ఆడియాసలు అయ్యేలా ఉన్నాయా అనిపిస్తుంది.

-ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ.. ఈ ఉదంతం..




ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిపిఆర్ఓ కార్యాలయం నుండి డిఎస్ఓ కార్యాలయాలయంపైకి వెళ్లే మెట్ల మార్గం వెనకవైపు అధికారులు తాగిపడేసిన టీ కప్పులు, మధ్యాహ్న భోజన సమయంలో విసిరేసిన ఎంగిలి విస్తరాకులతో ఈగలతో ముసిరి అప రిశుభ్ర వాతావరణం తాండవిస్తుంది. కలెక్టరేట్ మీటింగ్ హాల్ ముందు ఉన్న కాలి ప్రాంగణంలో




ప్లాస్టిక్ బాటిల్స్, పేపర్లను కాల్చివేసి పర్యావరణ కాలుష్యానికి కారణం అవుతున్నారు. కార్యాలయ ప్రాంగణంలో కుక్కలు కూడా సేద తీరుతున్నాయి. అలాగే కలెక్టర్ కార్యాలయం పక్కనే చీఫ్ ఇంజనీర్(ఇరిగేషన్) కార్యాలయంలో కూడా ప్లాస్టిక్ కవర్లు, టీ కప్పులు, విస్తరాకులతో అపరిశుభ్రత తాండవిస్తుంది. ప్రభుత్వ కార్యాలయాలలో తడి చెత్త, పొడి చెత్త వేయడానికి ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా పంచాయతీ అధికారులకు లేదా అని, పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీట వేయాల్సిన పంచాయతీ అధికార యంత్రాంగం తన విధులు మరిచి నిద్ర పోతుందా అని ప్రజలు పంచాయతీ అధికారుల తీరుని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పరిసరాల పారిశుధ్యం పేరుతో జిల్లా పంచాయతీ శాఖలో కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయ్యింది అనేదానికి ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం కేంద్రంగా ఉన్న అపరిశుభ్ర వాతావరణమే సాక్ష్యంగా నిలిచిందని ప్రజలు అంటున్నారు.

# ప్రజాపాలనపై అవగాహన సదస్సు



**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** స్థానిక ఎంపిడివో కార్యాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ తలపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంపై మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ మరియు వార్డులలో సభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో మండల ప్రత్యేక అధికారిణి ప్రసూనారాణి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 28 నుండి జనవరి 6 వరకు ప్రతి గ్రామ పంచాయతీలో షెడ్యూల్ ప్రకారం ప్రజా పాలన గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన గ్రామ సభలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. దరఖాస్తు పారంలు పూర్తి చేయడం, కౌంటర్ ఇంచార్జిలు నిర్వహించాల్సిన విధులపై పలు సూచనలు చేశారు. ఈ గ్రామ సభలలో ప్రజలు, మహాలక్ష్మి, గృహ జ్యోతి, రైతు బరోసా, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాశం పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో కుమార్, తహసీల్దార్ సృజన్ కుమార్, జెడ్పికో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, ఎంపిపి అంతటి విజయ, ఎంపిటిసిలు కుమ్మరి స్వప్న చంద్రబాబు, గుడ్ల శ్రీలత దేవేందర్, కోట నర్సింహులు, జాడి లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, సెర్ప్ వివోఏలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వార్డు సభ్యుడు రామస్వామి మృతి

### కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ములుగు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. సీతక్క ఆదేశం మేరకు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు కాశిందేవిపేట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మాజీ వార్డు సభ్యుడు చెలమల్ల రామస్వామి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ. చాంద్ పాషా, జిల్లా నాయకులు సుధాకర్ రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మద్ది రాజు, సీనియర్ నాయకులు దుగ్యాల సంపత్ రావు, దుగ్యాల దేవేందర్ రావు, ఎన్నిండ్ల మల్లయ్య, ఎడ్ల దేవేందర్‌లు పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాలు తగ్గించాలి

### సూపరిండెంట్ డా. జగదీశ్వర్



**ములుగు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. అప్పయ్య ఆదేశం మేరకు ఏరియా ఆసుపత్రిలో ములుగు సూపరిండెంట్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏటూరునాగారం సూపరిండెంట్ లతో క్లిష్ట తరమైన కాన్పులపై రివ్యూ, మాతా శిశు సంరక్షణ పోర్టల్ పై అప్డేట్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు సేవలు మెరుగుపరచాలని, నైపుణ్యమైన సేవలు నిరంతరం అందించాలని, తద్వారా మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో డా. సురేష్, డా. గౌతం, మీడియా అధికారి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఏజెన్సీ గ్రామాల్లో చట్టాలకు లోబడి దరఖాస్తులు స్వీకరించాలి



**కొత్తగూడ డిసెంబర్ 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఈనెల 28 నుండి జనవరి 6 వరకు గ్రామ సభల ద్వారా దరఖాస్తులు ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలకు లోబడి మాత్రమే తీసుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టానుసారంగా ఆదివాసీల చట్టాలను ఉల్లంగిస్తూ రాజ్యాంగ హక్కులను అవహేళన చేస్తూ అనేక రకాల దుశ్చర్యలకు పాల్పడిన మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల ప్రాంతంలో ఆదివాసీల చట్టాలను గౌరవిస్తూ రాజ్యాంగ హక్కులకు ఎలాంటి హాని చేయకుండా చర్యలు తీసుకుంటూ పనిచేయాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ప్రభుత్వ పథకాలను అక్రమ పద్ధతుల్లో 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు అందించే ప్రయత్నం చేసిన తీరును, తీసుకున్న తప్పుడు విధానాలను రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం సస్పెండ్ చేసిన ఆదేశాలు ఉన్నాయని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇల్లు వర్తించదని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు కూడా ఉన్నాయని అన్నారు. గిరిజనేతరులకు పోడు భూముల హక్కు పత్రాల విషయంలో చట్టం అమలు నాటికి మూడు తరాలకు చెందిన 75 సంవత్సరాల రికార్డులు చూపాలని స్పష్టం చేయడం కూడా జరిగిందని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గిరిజనేతరులకు ప్రభుత్వ పథకాలు పొందుటకు 1950 భూ రికార్డుల ఆధారంగా పరిశీలన చేయాలని చట్టాలు చెపుతున్నాయని అన్నారు. అక్రమంగా వలస వచ్చిన గిరిజనేతరుల ఓటు హక్కు రేషన్ కార్డు, ఆధార్ కార్డులను మైదాన ప్రాంతం కు బదిలీ చేసి వారి ఏజెన్సీ నుండి తరలించాలని ఇందుకోసం పేసా గ్రామ సభల తీర్మాణాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈక విజయ్, కుంజ నర్సింగరావు, వజ్జ రవి, భూర్క ప్రకాష్, అల్లెం జంపయ్య, మనోజ్, పెనుక రామచందర్, వెంకన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత




**కేసముద్రం, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసముద్రం స్టేషన్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ఎస్‌సి విద్యార్థులకు కళాశాలలు, పాలిటెక్నిక్ కోర్సులలో చేరేందుకు ప్రవేశ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను బుధవారం ఉచితంగా అందజేసారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాజు మాట్లాడుతూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడావత్ మోహన్ ఎన్ఐటి వరంగల్ వారి డైరెక్షన్‌తో ఇచ్చిన స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని మంచి రెసిడెన్షియల్ కళాశాలలు, ఇంటర్ సిఓఇ, పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలు పొంది ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. అప్పుడే ఫౌండేషన్ సంకల్పం, లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఫౌండేషన్ డైరెక్టర్స్ బానోతు నరేష్, జాటోతు జయకృష్ణలు మాట్లాడుతూ ఉన్నత విద్యలను అభ్యసించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని, చదువనేది జీవితానికి విజయాన్నందించే అత్యుత్తమ సాధనమని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

# శ్యామల చెరువును కాపాడండి

**-యథేచ్చగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు -కలెక్టర్‌కు రిపోర్ట్ చేసిన ఆగని కబ్జాలు -ఎమ్మెల్యే నాగరాజుకు విన్నవించుకున్న గ్రామస్తులు**



హసన్ పర్తి ప్రభాతవార్త:

గ్రేటర్ వరంగల్ పరిధిలో ఉన్న 55వ డివిజన్ భీమారం శివారులో గల శ్యామల చెరువు గత పాలకుల హయంలో బహిర్గతంగానే కబ్జాలు చేపట్టారు. ఇట్టి కబ్జాలపై ఎన్నో కథనాలు వచ్చిన, ఇరిగేషన్, కూడా అధికారులు మంత్రంగా చర్యలు చేపట్టి కబ్జాను అడ్డుకున్నట్లు హం గామా చేసి చేతులు దులువుకున్నారు. ప్రభుత్వం మారిన ప్పటికీ కబ్జాకోరుల చేతుల నుండి శ్యామల చెరువుకు విముక్తి లభించడం లేదని, 55వ డివిజన్ భీమారం ప్రజలు బుధవారం వర్దన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసి తమగోడును వెలగక్కారు. నగరానికి అతి సమీపంలో ఉండడం కోట్లాది రూపాయల విలువగల భూమిని ఎలాగైనా అక్రమించు కోవాలని కొంత మంది కబ్జాకోరులు పట్టువీడ కుండా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తూనే ఉన్నారని, వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. సర్వే నెంబర్ 642లో దాదాపు 67 ఎకరాల 22 గుంటలుగా విస్తరించి ఉన్న శ్యామల చెరువులో సుమారు 3 ఎకరాల భూమిని కబ్జాకోరులు అక్రమించుకున్నట్లు ఇరిగేషన్ అధికారులే స్వయంగా నిర్ధారించే కలెక్టర్‌కు రిపోర్టు చేసినప్పటికీ పనులు ఆగడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనితోపాటు చెరువు కట్టను అనుకొని 100 ఫీట్లతో బఫర్ జోన్ భూమి సైతం అక్రమణకు గురైందని, మత్తడిని సైతం వదలకుండా ఆక్రమించే నిర్మాణాలకు పూనుకున్నారని, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ ఉంటుందని ప్రజలు ఒక్కటై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ఎమ్మెల్యే నాగరాజు వెంటనే చర్యలు చేపట్టి అధికారుల సహాయంతో చెరువులో జరుగుతున్న కబ్జాలను అరికట్టాలని వారు కోరారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆకుల కుమార్‌తోపాటు 55వ డివిజన్ భీమారం గ్రామప్రజలు ఉన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి

ఐనవోలు,ప్రభాతవార్త

అనుమానాస్పద స్థితిలో ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని ఒంటిమామిడ పల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై వంగాల నవీన్‌కుమార్ వివరాల ప్రకారం ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన గోనె సోమలక్ష్మి(70)కి ముగ్గురు కుమారులు,ఒక కుమార్తె చిన్న కుమారుడైన గోనె సాయిలుకు వివాహం జరిగి భార్య భర్తల మధ్య గొడవ జరగడంతో తన భార్య పిల్లలతో సహా పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో సాయిలు తన తల్లిదండ్రుల వద్ద ఉంటూ తరుచూ మద్యం సేవింస్తూ అందుకోసం తల్లిదండ్రులను డబ్బులు అ డ ు గ ు తూ కొట్టేవాడు. కాగా 25వ తారీఖు దర్గిపల్లిలోని తన బంధువుల ఇంటికి



సోమలక్ష్మి వెళ్లి తిరిగి 26వ తేదిన రాత్రిఏనిమిది గంటలకు వచ్చి పడుకొంది. ఈ క్రమంలోనే తెల్లవారుజామున 6 గంటలకు మృతురాలి భర్త వచ్చి చూసేసరికి తలపై గాయాలతో ఉండి మృతి చెందింది. ఇట్టివిషయంపై మృతు రాలి కుమారుడు గోనె మల్లయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రజా పాలనను విజయవంతం చేయాలి

**ప్రజా సంక్షేమం కోసం పని చేస్తా**

**ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు**

ఐనవోలు,డిసెంబర్27,ప్రభాతవార్త

నేటి నుండి జనవరి 6వ వరకు నిర్వహించ నున్న ప్రజా పాలనను విజయవంతం చేయాలని మార్నేని మధుమతి రవీందర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులకు ప్రజా పాలనలో భాగంగా అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ సంబందిత అంశాలపైఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ



మాట్లాడారు. ప్రతి గ్రామం లో గ్రామ సభ నిర్వహించి లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. రెండు క్లస్టర్లు వారిగా తహశీల్దార్, ఎంపీడీవోల నేతృత్వంలో సంబంధిత అధికారులు రోజుకు రెండు గ్రామాల్లో దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రజా సంక్షేమం కోసం పని చేసే బాధ్యత ప్రజా ప్రతి నిధులు, అధి కారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి నాగేశ్వర్‌రావు, ఎంపీడీవో వెంకట రమణ, ఎంపీవో రఘుపతిరెడ్డి, ఏవో అడప కవిత, మండల వైద్యాధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఆశవర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వివోఏలు

## పూడూర్ మండల సాధన కమిటీ సమావేశం

**పూడూర్ మండల సాధన కమిటీ కన్వీనర్‌గా బండ రవీంధర్‌రెడ్డి**

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలంలోని పూడూర్ గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం పూడూర్ గ్రామంతో పాటు పరిసర గ్రామాలు అనగా గౌరవపురం, నరసింహులపల్లి, అప్పారావుపేట, తురక కాశీనగర్ నమిలికొండ, శ్రీరాములపల్లి, తిపాయపల్లి, నల్లగొండ, చెప్యాల 10 గ్రామాలతో కలిపి పూడూర్ మండల కేంద్రంగా నూతనంగా మండల ఏర్పాటు చేయాలని కోరుతూ 10 గ్రామాల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల వివిధ పార్టీల ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో పలువురు మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కొరకు పూడూర్ మండల కేంద్రం ఏర్పాటు చేయాలని పలువురు కోరడం జరిగింది. అనంతరం మండల సాధన జెఏసి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్‌గా బండ రవీంధర్‌రెడ్డి, యూత్ కన్వీనర్‌గా కునవేణి రాజశేఖర్, లతో పాటు పలువురు సభ్యులను ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు, మేధా వులు, యువకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## కల్వల హైస్కూల్ సందర్శించిన రాష్ట్ర బృందం



కేసముద్రంరూరల్,డిసెంబర్27,ప్రభాతవార్త

మండలంలోని కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్రస్థాయి 'ఉన్నతి' కార్యక్రమానికి సంబంధించిన బృందం బుధవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఏ విధంగా బోధి స్తున్నారో తరగతి గదిలో పరిశీలించారు. బేస్ లైన్ పరీక్ష, నెలవారి పరీక్షల నిర్వహణను, విద్యార్థుల ప్రగతిని, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. లక్ష్య, ఉన్నతి కార్యక్రమానికి సంబంధించిన కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ బృందం నెలవారి పరీక్షల ఫలితాలను తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్‌లో నమోదు చేయాలని సూచించారు. విద్యార్థుల స్థాయిని గమనించి బోధన చేయాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు బండారు నరేందర్, జిల్లాస్థాయి అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్‌ఆజాద్, జ్ఞానేశ్వర్, సంపత్‌కుమార్‌లతోపాటు ఉపాధ్యాయ బృందం ఏకాంబరం, నాగేందర్, రాము, రాజేంద్రచారి, బలరాం, రత్నమాల, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఆర్‌డిఎఫ్ విద్యార్థి



పర్వతగిరి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఆర్‌డిఎఫ్ వనిత అచ్యుతాపాయి విద్యాలయ జూనియర్ కళాశాలలో సీఈసీ రెండవ సంవత్సరం చదువుతున్న టీ.సాయిచరణ్, వరంగల్‌లోని పోతన విజ్ఞాన పీఠంలో జరిగి జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో జీవనైపుణ్య విభాగంలో కథా రచన డిక్లమేషన్స్ పాల్గొన్నారు. ఈ పోటీలలో సుమారు 65 విద్యార్థులు పాల్గొనగా, సాయిచరణ్, ప్రథమ స్థానంలో నిలిచినందుకు కళాశాల ప్రిన్సిపాల్ ఏ.జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఏ.రాజు, ఏవో యాకాంబ్రం అభినందించారు. ఈ కార్యక్ర మంలో అధ్యాపక బృందం, శ్రీలత, శ్రీరామమూర్తి, మహిపాలాల్‌రెడ్డి, శ్రీనివాస్, దేవేందర్, గొర్ల అశోక్, రమేష్, అనిల్, నాగరాజు, విజయేందర్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన నోడల్ ఆఫీసర్‌గా వాకాటి కరుణ

ప్రభాతవార్త, వరంగల్ :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం అమలు తీరును జిల్లాస్థాయిలో పరిశీలించేందుకు వీలుగా సీనియర్ ఐఏఎస్ అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతకుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నోడల్ ఆఫీసర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి అయిన వాకాటి కరుణను నియమించారు. ఉమ్మడి జిల్లాలో ప్రజాపాలన సభల నిర్వహణ తీరును పరిశీలిస్తూ, ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగేలా కృషి చేయనున్నారు.

# దరఖాస్తుల కాడా ఏం తిరకాసు పెడతారో?

**గ్యారంటీలపై ఆశావాహుల సందిగ్ధం**

*పరకాల- ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ప్రస్తుతం అమలు చేస్తున్న చేయనున్న గ్రామసభల కాడా దరఖాస్తులు చేసుకోవడంలో ఎలాంటి తిరకాసు పెడతారోనని సందిగ్ధ పరిస్థితుల్లో ఆశావాహులు ఉన్నారు. ఇంటి జాగా ఉన్న వారికి తొలుత ప్రాధాన్యత నిచ్చి, తదుపరి ఇంటి స్థలాలు లేని వారికి వంపిణీ చేస్తా మంటున్నారు. ఉమ్మడి కుటుంబాల నేపథ్యంలో వివాహాలు ఆయిన వారికి వేర్వేరుగా ఇల్లు కావాలంటే ఎలా నిర్ధారిస్తారో అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇంటిలో పింఛన్ తీసుకునే వారంటే ఏ ఏ పథకాలకు అర్హులు కారో, అవుతారో అనే డైలమా నెలకొంది. గృహలక్ష్మి గ్యారంటీలో ఉచిత బస్సు ప్రయాణం రూ.500లకే సిలిండర్, గృహలక్ష్మికి రూ. 2500లు అన్నారు. ఇంటిలో చేయూత పింఛన్‌కు అర్హత ఉన్న వారికి, వయోపరిమితి దాటి బృతికి అర్హత ఉన్న నిరుద్యోగులు ఉంటే వారి పరిస్థితి ఎట్లా అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. సొంత జాగా ఉండి అద్దే గృహల్లో అద్దెకుంటున్న వారి పరిస్థితి ఏమిటనే సంశయం నెలకొంది. అయితే ఆ ఆరు గ్యారంటీలు ఒక కుటుంబానికి అందించరా అనే అనుమానాలు వ్యక్తం చేస్తారోనని జనం ఆందోళన చెందు తున్నారు. ఒకే దరఖాస్తులో రేషన్ కార్డు లేని వారు, ప్రస్తుతం ప్రకటించిన గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవచ్చని పాలకులు ప్రకటించిన విధి విధానాలు చెప్పకపోవడంతో అందరు డైలమాలో పడిపోతున్నారు. తెల్ల రేషన్‌కార్డు కలిగిన నిరుపేద అర్హులకు ఆ గ్యారంటీలు వర్తిస్తాయా అనే అనుమానాలు వ్యక్తమ వతున్నాయి. అందుకే దరఖాస్తుల కూడా ఏం తిరకాసు పెడతారు అనే సందేహాలు నెల కొన్నాయి. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు పునా ధుల వరకు నిర్మించుకుంటేనే మొదటి దశ బిల్లు ఇచ్చే వారు. ప్రస్తుతం హౌజింగ్ శాఖను పునరు ద్ధరించిన క్రమంలో నిరుపేదలు ఇల్లు నిర్మించు కోవడానికి మంజూరితో పాటు రూ.లక్ష మొదట ఇస్తే ఇంటి నిర్మాణం సులభతరం అవు తుందని వారు చెబుతున్నారు. కాగా ప్రభుత్వం జాగా ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరితో పాటు లక్ష ఇవ్వాలని ఆశావాహులు కోరు తున్నారు.

# గ్రామ సభలను విజయవంతం చేయాలి

*గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

ఈనెల 28 నుండి గూడూరు మండలంలో నిర్వహించనున్న ప్రజా పాలన గ్రామసభలను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ప్రజాపాలన మండల ప్రత్యేకాధికారి, డిటిడిఓ ఎర్రయ్య కోరారు. మండలంలో గ్రామాల వారీగా నిర్వహించనున్న ప్రజాపాలన గ్రామసభల వివరాలను బుధవారం వెల్లడించారు. ఈనెల 28న పాటిమీదితండా, చక్రుతండా, జగన్నాయకులగూడెం, దుబ్బగూడెం, ఊట్ల, హనుమాన్‌తండా గ్రామాల్లో, 29న చిర్రకుంటతండా, రాములుతండా, జంగుతండా, గోవిందా పురం, పడమటితండా, పొనుగోడు, 30న బొద్దు గొండ, ఎర్రకుంట తండా, నాయకపల్లి, ఏపూరు, లైన్‌తండా, లక్ష్మీ పురం, జనవరి 2న మర్రిమిట్ట, రాజనపల్లి, గూడూరు, అయోధ్యపురం, మట్టెవాడ, మచ్చర్ల, 3న గుండెంగ, తెజావత్‌రాంసింగ్‌తండా, అప్పరాజుపల్లి, దామర వంచ, మదనాపురం, గాజులగట్టు, 4న బ్రాహ్మణపల్లి, కోబల్‌తండా, చిన్న ఎల్లాపురం, భూపతిపేట, వెంగంపేట, సీతానాగారం, 5న బొల్లెపల్లి, కొల్లాపురం, తీగలవేణి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. టీంలీదర్లుగా తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి, మండల వ్యవసాయాధికారి రాకేష్‌లు వ్యవహరిస్తారని, వీరి ఆధ్వర్యంలోనే గ్రామసభలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రభుత్వం అమలుచేయనున్న మహాలక్ష్మి, గృహజ్యోతి, యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రైతు భరోసా పథకాల ద్వారా లబ్దిదపొందేందుకు అర్హులైన వారు ఈ గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ గ్రామసభలు ప్రకటించిన తేదీల్లో



ఉదయం పూట కొన్ని గ్రామాలలో, మధ్యాహ్నం వేళ కొన్ని గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల ప్రాంగణాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు.

**దరఖాస్తుపత్రాలు విక్రయిస్తే చర్యలు..**

అభయహస్తం ప్రజాపాలన ధరఖాస్తులను జిరాక్స్ సెంటర్లలో లేదా ఇతర వ్యక్తులు అధిక ధరలకు విక్రయించే ప్రయత్నం చేస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ అశోక్‌కుమార్ హెచ్చరించారు. ధరఖాస్తుపత్రాలను ప్రజలకు ఉచితంగా అందజేయడానికి గ్రామపంచాయతీల కార్యాలయాలు, అధికారుల వద్ద అందుబాటులో ఉన్నాయని, ధరఖాస్తు చేసుకునే వారు ఎవరు కూడా ధరఖాస్తుపత్రాలు కొనే ప్రయత్నం చేయవద్దని సూచించారు. ఒకవేళ ధరఖాస్తు పత్రాలను ఎవరైనా జిరాక్స్ తీసుకునేందుకు వస్తే జిరాక్స్ సెంటర్లలో జిరాక్స్ చార్జీలు మాత్రమే తీసుకోవాలని తెలిపారు. దీనికి విరద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు.

# భూపాలపల్లి ఏరియాలో 94.7 శాతం పోలింగ్

**ఓటు హక్కును వినియోగించుకునేందుకు కార్మికుల ఆసక్తి**

*భూపాలపల్లి, డిసెంబర్26, ప్రభాతవార్త*

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి ఏరియాలో 94.7 శాతం నమోదు అయింది. ఓటు హక్కును వినియోగించుకునేందుకు సింగరేణి కార్మికుల ఆసక్తి కనబరచారు. 7వ సారి సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు బుధవారం కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా సింగరేణి వ్యాప్తంగా బుధవారం బ్యాలెట్ పద్దతిలో ఓటింగ్ జరిగింది. ఇందులో భాగంగా భూపాలపల్లి ఏరియాలో 9 పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయగా 5410 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా 5123 మంది ఓటు హక్కు వినియోగించుకొని 94.7 శాతం నమోదు చేశారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి పరిశ్రమలో ఏడవ సారి గుర్తింపు సంఘం ఎన్నికలు బుధవారం నిర్వహించటకు కార్మిక మంత్రిత్వశాఖ ఇందుకు సర్వం ఏర్పాట్లు చేసింది. కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో రహస్య బ్యాలెట్ పద్దతిలో ఈ ఎన్నికలు జరిగాయి. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు 09.09.1998లో మొదటిసారి నిర్వహించగా ఆరవ సారి 05.10.2017 నిర్వహించటం జరిగింది. సింగరేణిలోని 11 డివిజన్‌ల పరిధిలో 39773 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియో గించ నుండగా ఇందు కోసం కేంద్ర కార్మిక శాఖ గుర్తించిన విధంగా 84 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 7వ సారి జరుగుతున్న ఎన్ని కల్లో 13 కార్మిక సఘాలు పోటీ పడ్డాయి. సింగరేణి భవన్, కార్పొరేట్ ఏరి యాల్లో 04, కొత్తగూడెం ఏరియాలో 06, ఇల్లందు ఏరియాలో 03, మణుగూరు ఏరియాలో 07, రామగుండం.1 ఏరియాలో 11, రామగుండం 2 ఏరియాలో 06, రామగుండం 3 ఏరియాలో 06, భూపాలపల్లి ఏరియాలో 09, మందమర్రి ఏరియాలో 11, శ్రీరాంపూర్ ఏరియాలో 15 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే పోలింగ్, కౌంటింగ్ సిబ్బందికి రీజియన్‌ల వారిగి శిక్షణ తరగతులను నిర్వహించారు. బుధవారం జరిగిన ఎన్నికలను నిర్వహించటం కోసం వీలుగా కేంద్ర కార్మిక శాఖకు సంబంధించిన అధికారులు ఏర్పాట్లు పర్య వేక్షించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ఎన్నికల్లో ఎన్‌సి దబ్ల్యూఏ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు.పోలింగ్ కోసం ఆయా గనుల వద్ద పోలీసులు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.



**భూపాలపల్లి ఏరియాలో 94.7 శాతం పోలింగ్......**

భూపాలపల్లి ఏరియాలో 9 కేంద్రాల్లో 5410 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కేటికే 1వ గని వద్ద 1వ పోలింగ్ కేంద్రంలో 596కు 564, రెండవ పోలింగ్ కేంద్రంలో 671కు 645, కేటికే 5వ గని వద్ద పోలింగ్ కేంద్రం 3లో 680లో 631, వెల్ఫేర్ ఆఫీస్ కేటికే 5 పోలింగ్ కేంద్రం 4లో 691లో 652, ప్రాజెక్టు ఆఫీస్ కేటికే 5 పోలింగ్ కేంద్రంలో 712లో 685, కేటికే 8 సైట్ ఆఫీస్ పోలింగ్ కేంద్రం 6లో 582లో 537, క్యాంటీన్ కేటికే 8వ పోలింగ్ కేంద్రంలో 7లో 650లో 611, మైన్స్ రెస్క్యూస్టేషన్ పోలింగ్ కేంద్రం 8లో 572లో 545, కేటికే ఓసీపీ 02 సైట్ ఆఫీస్ పోలింగ్ కేంద్రం 9లో 256లో 253 మంది ఓటు వేసేందుకు ఓటు హక్కు విని యోగించుకున్నారు.

## ప్రజా పాలన షెడ్యూల్ ఇదే!

**పరకాల పురపాలకంలో కేంద్రాలు**

*పరకాల, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాలలో ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీలకు నేటినుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ క్రమంలో పరకాల పురపాల సంఘం పరిధిలోని 22 వార్డులలో దరఖాస్తులు స్వీకరించనున్నారు. తొలినాడు ఒకటవ వార్డు పరిధిలోని సీఎస్ఐ ఉన్నత పాఠశాల, రెండవ వార్డు దళిత వాడ ప్రాథమిక పాఠశాల, 13వ వార్డు బస్తీ దావఖాన, 19వ వార్డు సీఎంఎస్ గోదాం, 29న, 10వ వార్డు మాదారం పాఠశాల, 18వ వార్డు నూతన మున్సిపల్ కార్యాలయం, ఐదవ వార్డు ఉర్దూ మీడియం స్కూల్, 16వ వార్డు రాజుపేట అంబేద్కర్ భవన్, 30న 11వ వార్డు మాదారం అంబేద్కర్ భవన్, నాల్గవ వార్డు రాజుపేట, అంబేద్కర్ భవన్. 17వ వార్డు నూతన మున్సిపల్ కార్యాలయం, 20వ వార్డు మున్సిపల్ కార్యాలయం, జనవరి 1, 2వ తేదిలలో సెలవు, జనవరి 2న ఏడవ వార్డు సీతారాంపురం పాత గ్రామపంచాయతీ కార్యాలయం, 8వ వార్డు ప్రాథమిక పాఠశాల సీతారాంపురం 6వ వార్డు పాత గ్రామపంచాయతీ కార్యాలయం రాజుపేట, మూడవ వార్డు పద్మశాలి వాడ పోచమ్మగుడి, 3న 9వ వార్డు చేనేత భవనం శ్రీనివాస కాలనీ, 15వ వార్డు ప్రభుత్వ జూనియర్ కళాశాల, 14వ వార్డు వెలమవాడ పాఠశాల, 12వ వార్డు గౌడ కమ్యూనిటీ హాల్, 4న 21, 22వ వార్డు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేంద్రాలు ఏర్పాటు చేశారు.

## రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చు

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి లలిత శివ జ్యోతి**

**ములుగు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి టి. మాధవి**

*ములుగు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :*



జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఈ నెల 30న జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా కోర్టులో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పివిపి లలిత శివ జ్యోతి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ములుగు, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ టి. మాధవి తెలిపారు. కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని వారు తెలిపారు. లోక్ అదాలత్‌లో క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటర్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహం కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్ మెంట్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరం కేసులు, ట్రాఫిక్ ఈ చలాన్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసు లతో పాటు ఇతర కేసుల్లో ఇరు పక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు. రాజీ పడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలిపారు. ఇప్పటి వరకు ములుగు జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 478 పెండింగ్ కేసులు ఉన్నాయని, వాటిని పరిష్కరించుకోవాలని అన్నారు. క్రిమినల్ 151, ఎన్ఐ యాక్ట్ 17, ఎంఏసిటి 38, వివాహ 24, అదర్ సివిల్ 48, ప్రీ లిటిగేషన్ బ్యాంక్ కేసులు 297 జిల్లా వ్యాప్తంగా కేసులను పరిష్కరించుటకు 4 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.

## నేడు కేయూలో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 27 ప్రభాతవార్త :*

కేయూలో నేడు 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ ప్రారంభమవుతుందని సదస్సు అధ్యక్షులు కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య మిత్రు ముఖర్జీ విశిష్ట అతిథి ఆచార్య ఆదిత్య ముఖర్జీ మరొక అతిథి ఆచార్య నదీమ్ రిజావి పాల్గొంటారని తెలిపారు. ముగింపు కార్యక్రమానికి అధ్యక్షులుగా కేయూ వీసీ రమేష్ ముఖ్య అతిథిగా, తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, డాక్టర్ డి.అనసూయ సీతక్క, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరవుతారని రిజిస్ట్రార్ టి.శ్రీనివాసరావు ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ లోకల్ కన్వీనర్ ఆచార్య మనోహర్ తెలిపారు.

# ప్రజాపాలన నిర్వహణకు సర్వం సిద్ధం

**-అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్య క్రమం నిర్వహణకోసం జిల్లా వ్యాప్తంగా సర్వం సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ ఐఏఎస్ తెలిపారు. బుధవారం జనగామ జిల్లాలోని జనగామ పట్టణంతోపాటు నెల్లుట్ల గ్రామ పంచాయతీ, బచ్చన్నపేటలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం రఘు



నాథపల్లి మండల కేంద్రం, లింగాల ఘణపురం



మండల కేంద్రాలలో జరుగుతున్న సన్నాహక సమావే శానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణకోసం నియోజక వర్గానికి మండలానికి గ్రామస్థాయికి ప్రత్యేక అధి కారులను నియమించి కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆయన అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో దరఖాస్తు తీసుకునేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఆడవారికి, మగవారికి వేర్వేరుగా క్యూలైన్లను సిద్ధం చేశామని, దరఖాస్తులు అందచేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టెంట్లు, కుర్చీలు, తాగునీరు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. గ్రామాలు, పట్టణంలో ప్రజాపాలన కార్యక్రమంపై ప్రజలకు విస్తృత ప్రచారం కలిగించేందుకు సోషల్ మీడియా, వాట్సప్, ఫేస్‌బుక్, ఇంస్టాగ్రామ్, ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సుహాసిని, ప్రజాపాలన ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన నియోజక వర్గ పరిధిలోని సిబ్బందికి బుధవారం శిక్షన నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ తెలిపారు.

# ఆలయ ఉత్సవ కమిటికి ప్రతిపాదనలు సిద్ధం

**వార్త కథనానికి స్పందించిన ఎమ్మెల్యే**

**6న మంత్రి సురేఖతో సమీక్ష సమావేశం నిర్వహిస్తాం**

ఐనవోలు,డిసెంబర్27,ప్రభాతవార్త

ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీమల్లికార్జునస్వామి ఆలయ కమిటిపై ఈ నెల 23వ తారీఖు వార్త దినపత్రికలో కథనం ప్రచురితమైంది.ఎలక్షన్ కమిషన్‌కు ముందు ఎండోమెంట్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పునరుద్దరణ కమిటీ సభ్యులే ఆలయ అభివృద్ధి కమిటీగా కొనసాగేనా ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మరో ఆలయ అభివృద్ధి కమిటీని ప్రతిపాదిస్తుందా అనే అంశంపై అధికార పార్టీ ఆలోచన ఏముందోనని వార్తలో కథనం ప్రచురితం కాగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు స్పందించారుమల్లికార్జునస్వామి జాతర ఏర్పాట్ల పరిశీలనకు బుధవారం వచ్చిన ఎమె ్మల్యే కెఆర్ నాగరాజు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.ఆలయ కమిటిపై పలు పత్రికల్లో కథనాలు వస్తున్నాయని త్వరలోనే 45రోజుల ఆలయ ఉత్సవ కమిటిని ఏర్పాటు చేస్తామన్నారు.6వ తేదీన దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో వివిధ శాఖల అధికారులతో కలిసి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు బొంపల్లి దేవేందర్‌రావు,మార్నేని వెంకటేశ్వర్‌రావు,సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్‌రావు,బొమ్మినేని రాకేష్‌రెడ్డి,మహ్మద్ రఫీ,మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్,మాజీ ఎంపీటీసీ బొల్లపెల్లి మధుగౌడ్,ప్రధాన కార్యదర్శి కూస చిర ంజీవి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టబోయిన రాజు, పోలేపల్లి బుచ్చిరెడ్డి,అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రహీంపాషా,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యాకర సాంబయ్య, కిసాన్ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భాస్కర్,బిసి సెల్ అధ్యక్షులు రావుల రవి,మహిళ విభాగం ఇల్లందుల ఏలీషా, మేటిచిరంజీవి,ఎంపీటీసీలు బీరం మౌనిక దేవేందర్‌రెడ్డి,జెట్టబోయిన లక్ష్మి,ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు,తహశీలా ్దర్ విక్రమ్‌కుమార్,ఆలయ జూనియర్ అసిస్టెంట్ అద్దంకి కిరణ్,సిబ్బంది శ్రీకాంత్,తీగల రాజు తదితరులు ఉన్నారు

# ఐలోని ఆలయాన్ని సుందరంగా మారుస్తా

**భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు**

**జాతర ఏర్పాట్లపై పరిశీలన**

ఐనవోలు,ప్రభాతవార్త



రాబోయే రోజుల్లో ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని మల్లికార్జునస్వామి ఆలయాన్ని సందర్శించి జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమె ్మల్యే మాట్లాడారు.త్వరలోనే దేవాదా యశాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో వివిధ శాఖల అధికారులతో కలిసి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బొంపల్లి దేవేందర్‌రావు,మార్నేని వెంకటేశ్వర్‌రావు,సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్‌రావు,బొమ్మినేని రాకేష్‌రెడ్డి,మహ్మద్ రఫీ,మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్,మాజీ ఎంపీటీసీ బొల్లపెల్లి మధుగౌడ్,ప్రధాన కార్యదర్శి కూస చిర ంజీవి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టబోయిన రాజు,పోలేపల్లి బుచ్చిరెడ్డి,అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రహీంపాషా,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యాకర సాంబయ్య, కిసాన్ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భాస్కర్,బిసి సెల్ అధ్యక్షులు రావుల రవి,మహిళ విభాగం ఇల్లందుల ఏలీషా, మేటిచిరంజీవి, రాయపురం సాంబయ్య,ఎంపీటీసీలు బీరం మౌనిక దేవేందర్‌రెడ్డి, జెట్టబోయిన లక్ష్మి, ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, తహశీలా ్దర్ విక్రమ్ కుమార్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ అద్దంకి కిరణ్,సిబ్బంది శ్రీకాంత్,తీగల రాజు పాల్గొన్నారు.

## పెంచీకల్ పేట్‌కు దేవాదుల నీళ్ళు

ప్రభాతవార్త ఎల్క తుర్తి:

మండలంలోని పెంచికల్పేట్ గ్రామానికి దేవాదుల నీళ్ల కాలువాల ద్వారా రావడం ఆనందకరమని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాదుల నీళ్ల యాసింగు పోలాలకు పత్తి మొక్కజొన్న సంబంధించిన నీళ్ల అవసరమని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు జైపాల్ రెడ్డి, అన్నాడి క్రాంతి కుమార్, దాట్ల ప్రవీణ్, సామల తిరు పతిరెడ్డి, బొల్లారం బుచ్చయ్య, తాళ్ల సురేష్, యాల్ల అధి రెడ్డి తదితర రైతులు సంతోషం వ్యక్తం చేశారు.



# వరంగల్ వార్త

## ప్రజా పాలనా అవగాహన కార్యక్రమం

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో రాజేంద్రప్రసాద్.ఎమ్మార్వో నాగరాజులు ప్రజాపాలనా అవగాహన కార్యక్రమాన్ని బుదవారం నిర్వహించారు.మండలంలోని వివిద శాఖల అధికారులు,గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎంపిడివో,ఎమ్మార్వోలు మాట్లాడుతూ డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు గ్రామాలలో గ్రామ సభలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి,రైతు భరోసా,గృహలక్ష్మి,గృహజ్యోతి.ఇందిరమ్మ ఇండ్లు,చేయూత మరియు ఇతర పథకాలకు సంబందించి ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.ధరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు అధికారులు సహాయ సహకారాలు అందించాలన్నారు.ఈ ప్రజాపాలనా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## సంస్కృత విద్యాలయం విద్యార్థులకు బీరువాలు అందచేసిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త-బాలసముద్రం:



శ్రీ భద్రకాళి సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయం(వేదపాఠశాల)కు విద్యా ర్థుల నిత్యావసరాల సౌకర్యార్థం 6 బీరువాలు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అందజేశారు.హనుమకొండలోని శ్రీ భద్రకాళీ ఆలయంలో శ్రీ ప్రతివాది భయంకర అప్పన్ కృష్ణమాచార్య చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్, వరంగల్ పశ్చిమ నియెజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ద్వారా శ్రీ భద్రకాళీ సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయం (వేదపాఠశాలకు) విద్యార్థుల నిత్యావసరాల సౌకర్యార్థం 6 బీరువాలు కార్యనిర్వహణాధికారి శేషభారతికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్.సుధ, డాక్టర్. హరిణి, జ్యోతిర్మయి, శ్వేత రంగనాథ్, సుధ, రమేష్,వేదపాఠశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనంత మల్లయ్య సిద్దాంతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త-సుబేదారి:



కాజీపేటకు చెందిన శ్వేతార్క మూల గణపతి వ్యవస్థా పకులు ఐలవోని అనంత మల్లయ్య సిద్దాంతి మరణించగా వారి భౌతిక కాయా నికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు డివిజన్ కార్పొరేటర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# ప్రజాపాలనలో వార్డుల వారీగా షెడ్యూల్..

**- నేటి నుంచి జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ**

*జనగామ టౌన్, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 28నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజాపాలనను వార్డుల వారీగా బుధవారం షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈసందర్భంగా ఆయా వార్డులలో సభలో నిర్వహించడం జరుగుతుందని, జనగామ పట్టణ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని మున్సిపల్ అధికారులు కోరారు. దరఖాస్తుదారులు దరఖాస్తు ఫారంతోపాటు తెల్లరేషన్‌కార్డు జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్‌ను తప్పనిసరిగా జత చేయవలెనని, దరఖాస్తు ఫారంలో తెలిపిన ఐదు పథకాలు కాకుండా ఇతర అభ్యర్థనకొరకు మాత్రం తెల్లకాగితంపై వ్రాసి ఇవ్వగలరని పేర్కొన్నారు. వార్డుల వారీగా షెడ్యూల్ వివరాలు తేదీల ప్రకారం ఇలా ఉన్నాయి... ఈనెల 28న (గురువారం) 2వ వార్డు ప్రజలు హన్మకొండ రోడ్డులోని ప్రెస్టన్ కాలేజీలో దరఖాస్తులను సంబంధింత అధికారులకు అందచేయాలని, అదేవిధంగా 11వార్డు- కాలోజీ విగ్రహం వెనుకగల ఖాళీ గ్రౌండ్, 20వ వార్డు- హైదరాబాద్‌రోడ్డులోని ఏకశిల స్కూల్, 21వార్డు- కుర్మవాడలోని కుర్మసంఘం బిల్డింగ్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 29వ తేదీన (శుక్రవారం) 4వవార్డు- హైదరాబాద్ రోడ్డులోని సెయింట్ మెరీస్ హైస్కూల్, 8వ వార్డు- సిద్దిపేట రోడ్‌లోని అరబిందో ఆశ్రమం, 9వ వార్డు-కమ్యూనిటిహాల్ (ఓల్డ్ ఎస్టీవో ఆఫీస్), 13వార్డు- ధర్మకంచలోని అంబేద్కర్ భవన్, 30వ తేదీ (శనివారం) 1వ వార్డు-హన్మకొండ రోడ్డులోని సోషల్‌వెల్ఫేర్ హైస్కూల్, 3వ వార్డు-హైదరాబాద్ రోడ్డులోని ఏకశిల డిగ్రీకాలేజీ, 5వ వార్డు- బాణపురం వార్డు ఆఫీస్, 12వ వార్డు- వీవర్స్‌కాలనీలోని కమ్యూనిటిహాల్, జనవరి 2వ తేదీ(మంగళవారం) 6వ వార్డు- పాత మున్సిపల్ ఆఫీస్ బిల్డింగ్, 7వ వార్డు- ఏబీవీ హైస్కూల్, 22వార్డు- సాయినగర్ కమ్యూనిటిహాల్, 27వ వార్డు- రైల్వేస్టేషన్ రోడ్డులోని ప్రైమరీస్కూల్, జనవరి 3వ తేదీ (బుధవారం) 10వ వార్డు-అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆఫీస్, 14వార్డు- అంబేద్కర్ నగర్‌లోని కమ్యూనిటిహాల్, 25వవార్డు- గడిబజార్‌లోని ఇ-సేవా సెంటర్, 28వార్డు- గుండ్లగడ్డలోని యుపీఎస్(కొత్తబస్తీ), జనవరి 4వ తేదీ(గురువారం) 17వార్డు- వెంకన్నకుంటలోని జూబ్లీఫంక్షన్‌హాల్, 23వార్డు-నెహ్రూపార్కులోని సెయింట్‌పాల్ హైస్కూల్, 29వార్డు-గుండ్లగడ్డలోని మహిళా సంఘం బిల్డింగ్, 30వార్డు- ధర్మకంచలోని సంగరోళ్ల చౌరస్తా, జనవరి 5వ తేదీ(శుక్రవారం) 15వార్డు- హౌజింగ్‌బోర్డు, 16వార్డు- మినీస్టేడియం, 19వార్డు- గణేష్‌స్ట్రీట్ స్కూల్, 26వార్డు- బస్తీ దవాఖాన, జనవరి 6వ తేదీ(శనివారం) 18వార్డు- గణేష్‌స్ట్రీట్ స్కూల్, 24వార్డు- స్వీట్‌హౌజ్ వెనుకగల సెయింట్ మెరీస్ హైస్కూల్‌లో దరఖాస్తు దారులు దరఖాస్తులు అందించాలని మున్సిపల్ అధికారులు తెలియచేశారు.

## బీఆర్.అంబేద్కర్ సెమిస్టర్ల పరీక్షఫీజు జనవరి 17లోపు చెల్లించాలి

*జనగామ టౌన్, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :*

అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2023-24విద్యాసంవత్సరం సెమిస్టర్లు 3, 5నకు సంబంధించిన పరీక్షలకు సంబంధించిన వివరాలను జనగామ ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య, అంబేద్కర్ విశ్వవిద్యాలయ అధ్యయన కేంద్ర సమన్వయకర్త అనగాని శ్రీనివాస్ బుధవారం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు 2023-24విద్యాసంవత్సరం సెమిస్టర్లు 3, 5నకు సంబంధించిన పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులు పరీక్ష ఫీజును జనవరి 17లోగా ఆన్‌లైన్‌లో చెల్లించాలని, రూ.500 అపరాధ రుసుముతో జనవరి 23వరకు చెల్లించుకోవచ్చునని, సెమిస్టర్ థర్డ్ పరీక్షలు ఫిబ్రవరి 17, 18,19,20,21,22తేదీలలో నిర్వహించబడునని, ఐదవ సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 27, 28, 29, మార్చి 1, 2, 3తేదీలలో నిర్వహించబడునని పేర్కొన్నారు. ఇతర వివరాలకు సంబంధించిన అధ్యయన కేంద్రంలో నేరుగా గానీ 7382929687 నంబర్‌ను సంప్రదించగలరని తెలిపారు. గతంలో ట్యూషన్ ఫీజు చెల్లించని వారు ఈనెల 31వరకు చెల్లించే అవకాశం కలదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## ప్రజాపాలనను విజయవంతం చేయాలి

*రఘునాథపల్లి, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :*



మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో బుధవారం ప్రజాపాలనపై పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, మండల లెవల్ ఆఫీసర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28నుంచి వచ్చేనెల 8వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమానికి అధికారులు తప్పకుండా హాజరుకావాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మహాలక్ష్మీ, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల అమలుకోసం దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. 36 గ్రామపంచాయతీల్లో 13602కుటుంబాలకు గాను 130కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ, ఎంపీడీవో హాషం, తహసీల్దార్ యుగేందర్, స్పెషల్ ఆఫీసర్ రాజేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వర ఆలయంలో ఈనెల 28న హుండీ లెక్కింపు

*పాలకుర్తి, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఈనెల 28న గురువారం హుండీ లెక్కింపు నిర్వహించినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు ఆలయంలోని కళ్యాణ మండపంలో హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## వైభవంగా శ్రీ సోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవం

**-108లీటర్ల ఆవుపాలతో ఏకాదశ రుద్రాభిషేకం**

*పాలకుర్తి, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండల శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో బుధవారం మార్గశిర మాసం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆరుద్రోత్సవం కార్యక్రమం మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు ఏకాదశ రుద్రాభిషేకంను 108లీటర్ల ఆవుపాలతో అభిషేకం, గర్భాలయ దీపోత్సవం, పుష్పాలంకరణ, విశేష నీరాజనములు, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ, వైభవంగా నిర్వహించారు. ఈ ఆరుద్రోత్సవం కార్యక్రమం భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. శ్రీరామదాసు భజన మండలి ఆధ్వర్యంలో భజన బృందాలచే నిర్వహించిన భజనలు అలరించాయి. కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి విరాళం అందచేత

*బచ్చన్నపేట, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :*

మండలంలోని బండనాగారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత ఆలయానికి ఎర్రోజు యుగరాజు రూ.50వేల విరాళాన్ని అందించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ శివరాత్రి రాజనర్సు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, త్వరలోనే దుర్గామాత ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఆలయ నిర్మాణానికి చాలామంది దాతలు సహకరించారని వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మానెపల్లి దేవయ్య, నాయకులు సవాదు మల్లారెడ్డి, ఎల్ల చెంద్రారెడ్డి, రాపెల్లి చక్రపాణి, ఎర్రోజు శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.



## ఆపన్న హస్తం అందించిన సేవాలాల్ ట్రస్టు సభ్యులు

*పాలకుర్తి, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలం గుడికుంట తండా గ్రామ వాస్తవ్యులు, నిరుపేద కుటుంబానికి చెందిన కునుసోతు పుల్యానాయక్ గత రెండురోజుల క్రితం మరణించగా కుటుంబానికి శ్రీ సేవాలాల్ మహారాజ్ ధర్మపరిరక్షణ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, చైర్మన్ బానోతు మహేందర్‌నాయక్, ట్రస్టు సభ్యులు వీరేశ్ నాయక్, భూక్య శ్రీనునాయక్, భూక్యా వెంకట్‌నాయక్, జాటోత్ రాహుల్‌నాయక్, లకావత్ నాగరాజునాయక్, లకావత్ వెంకట్‌నాయక్, లకావత్ సురేష్‌నాయకన, గుగులోతు నర్సింహ, కునుసోతు విజయ్‌నాయక్, జాటోతు రామునాయక్‌లు పుల్యానాయక్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అనంతరం వారికి 50కేజీల బియ్యంతోపాటు రెండువేల ఆర్థికసాయం, నిత్యావసర సరుకులను అందచేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోతు క్రాంతి, యాకూబ్‌నాయక్, బానోతు టాక్రూనాయక్, బానోతు దేవానాయక్, బానోతు బాలోజీ, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన సదస్సు

*తరిగొప్పుల, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంపై స్థానిక రైతువేదిక భవనంలో బుధవారం ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అన్ని గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎం.కిష్టయ్య, మండల ప్రత్యేక అధికారి బి.నాగులు, అడిషనల్ అధికారి వై.నర్సయ్య, ఎంపీఓ ఆలం, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.



# అభయహస్తాన్ని సద్వినియోగం చేసుకోండి

నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త

అభయహస్తాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల రెవిన్యూ అధికారులు, ఎంపిడివోలు, ఎంపివోలు, గ్రామ మండల నోడల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ ప్రజలందరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా అభయహస్తం లబ్ధిదారులకు ఎంపిక చేయడానికి శాంతి యుతంగా ప్రజలతో మమేకమై సలహాలు సూచనలు చేస్తూ ఎంపిక కొనసాగించాలని అట్టడుగు వర్గాల ప్రజలకు ఏ ఒక్కరికి కూడా లబ్ధి జరగకపోయినా ఊరుకునే ప్రసక్తే లేదని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా అధికారులు వ్యవహరించాలని సూచించారు. 28వ తేది నుండి జనవరి ఆరవ తేది వరకు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో మున్సిపాలిటీలోని ప్రతి డివిజన్లో అభయహస్తం దరఖాస్తులు అధికారులు తీసుకుంటారని, ప్రజలు ఆందోళన చెందవద్దని తమ ఇంటికే దరఖాస్తు ఫారాలను ప్రభుత్వం అందిస్తుందని, జిరాక్స్



సెంటర్లకు మీ సేవాకు తిరిగి ప్రజలు డబ్బు ఖర్చు పెట్టుకోవద్దని ఈ ప్రభుత్వం పాలన ప్రజాపాలనని అన్నారు. మేము నాయకులం కాదు సేవకులము అని అన్నారు.

# ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన నిరుపేదలందరు దరఖాస్తు చేసుకొని లబ్ధిపొందాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం, ప్రజాపాలనపై ఆరు గ్యారంటీ పథకాలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 28వ తేది నుండి 4వ తేది వరకు బొబ్బిరోనిపల్లి, చంద్రయ్యపల్లి, బిక్కాజిపల్లి, కేశవపురం, మదిరెమందపల్లి, రాజ్యతండా, ముద్దునూరు,



మైసంపల్లి, 29న శివాజీనగర్, స్వామిరావుపల్లి, గుడ్డెల్గులపల్లి, గుడిమహేశ్వరం, వీజీతండా, నారాయణతండా, దేశాయిపల్లి, రేబల్లె, 30న చలపర్తి రేకంపల్లి, బందంపల్లి, చాపలబండ, అడవిరంగాపురం, గిర్నిబావి, మందపల్లి, 2న మల్లంపల్లి, గొల్లపల్లి, మర్రిపల్లి, పోనకల్, తొగర్రాయి, 3న నాచినపల్లి, తిమ్మంపేట, లక్ష్మిపురం, మహ్మదాపురం, వెంకటాపురం, దుగ్గొండి గ్రామాల్లో అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణప్రసాద్, ఏవో దయాకర్, ఏఈ సురేష్, సాంబమూర్తి, డిప్యూటి తహసీల్దార్ రాజేశ్వర్రావు, ఎంపివో శ్రీధర్గౌడ్, ఏపివో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, రమేష్, వినోద్కుమార్, రాజేంద్రప్రసాద్, రఘుపతి, శివకుమార్, సతీష్, అశోక్, దిలీప్కుమార్, ప్రదీప్, శేఖర్, కాగా స్పందన, వాణి, ఎస్కే యాస్మిన్, రజియా, మంజుల, స్రవంతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలి



చెన్నారావుపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా ప్రభుత్వ పాలనను సమర్ధవంతంగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ అన్నారు. ఈ నెల 28 నుండి ఆరు గ్యారంటీ పథకాలకై దరఖాస్తుల స్వీకరణ చేయనున్నారు. ఇందుకు గాను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్థాయి అధికారులతో దిషా నిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు విజయవంతంగా నిర్వహించా లన్నారు. ఇందుకు పంచాయతీ కార్యదర్శులతో పాటు ఆయా గ్రామాల్లో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బంది భాగస్వాములు కావాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన వసతులు కల్పించాలన్నారు. గ్రామాల్లో జరిగే కార్యక్రమానికి జిల్లా అధికారులు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భారతి, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపివో శ్రీధర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గణితశాస్త్రంపై పట్టు సాధించాలి



చెన్నారావుపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త

విద్యార్థులు గణిత శాస్త్రంపై పట్టు సాధించాలని చెన్నారావుపేట హైస్కూల్ ఇంచార్జి హెచ్ఎం ఉమారాణి అన్నారు. చెన్నారావుపేట హైస్కూల్లో విద్యార్థులకు గురువారం మండల స్థాయి గణిత ప్రతిభ పోటీలు నిర్వహించారు. డిసెంబర్ 22 జాతీయ గణిత దినోత్సవం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఈ పోటీలు మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు కస్తూర్బా మోడల్ పాఠశాలలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి హెచ్ఎం మాట్లాడుతూ గణితశాస్త్రం నిత జీవితంతో ముడిపడి ఉందన్నారు. గణితం పట్ల భయాన్ని వీడి ఆసక్తిని పెంచుకోవాలన్నారు. తద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 29న నర్సంపేటలోని బాలుర హైస్కూల్లో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో గణిత ఫోరం ఉపాధ్యాయులు కర్నాకర్రెడ్డి, రజిని, సుధాకర్, రజిత, శ్రీనివాస్రెడ్డి, రమేష్, సిఆర్పిలు సంపత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

-సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా

నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త



దేశంలో బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం పిసిసి సిపిఐ(ఎంఎల్), సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా, సిపిఐ (ఎంఎల్) రివల్యూషనరీ ఇన్సియేటివ్, మూడు విప్లవ కమ్యూనిస్టు పార్టీల విలీనమవుతున్న సందర్భంగా 2024 మార్చి 3, 4, 5వ తేదీల్లో ఖమ్మంలో జరిగే ఐక్యత జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. బుధవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా వరంగల్ జిల్లా కమిటీ సమావేశం కొడెం సారంగం అధ్యక్షతన జరిగింది. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా వరంగల్ జిల్లా నాయకులు బొట్ల రాకేష్, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, డివిజన్ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు, బుచ్చన్న దార లింగన్న, జవహర్లాల్, మనోహరచారి, రాజేందర్, శేఖర్, అల్లం నారాయణ, బాలు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ద్వితీయ పుష్కర కుంభాభిషేకం



నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త

పట్టణంలోని అయ్యప్పదేవాలయ ప్రాంగణంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ఉత్తమ సేవారత్న అవార్డు గ్రహిత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆండాలమ్మల ఆశీస్సులతో ఆలయ సేవా చరిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్గుప్త రజిని ఆధ్వర్యంలో 23వ మండల పూజా మహోత్సవంలో రామ్సాయి మండల పూజా మహోత్సవంలో ఆలయ ద్వితీయ పుష్కర కుంభాభిషేకం యాగాన్ని ఆలయ వేద పండితులు సి.వెంకటేశ్వరశర్మ పూజా నిర్వాహణలో గర్భగుడిలోని స్వామికి పూజలు నిర్వహించగా ప్రధాన మడిమెట్ల ముందు కలిశాభిషేక పూజలో పాల్గొన్న 40 దంపతులు పాల్గొనగా ఆలయ నిత్య అర్చకులు దేవేష్మిశ్రా చేతుల మీదుగా ప్రధాన జ్యోతులు వెలిగిస్తూ గణపతి పూజతో మొదలుకొని పుట్టమట్టి గోమాత పూజలు చేస్తూ సమస్త దేవతలు అయ్యప్పను ఆహ్వానించగా కర్ర చెక్కపై అగ్ని పర్వనం చేస్తూ హోమగుండ పూజలు నిర్వహించగా సర్వతో భద్ర మండపం వాస్తు మండపం నవగ్రహ మండపం అగ్ని మాదనం నవచండీ హోమం, సుదర్శనహోమం, యజుర్వేద ద్వారా అదర్శన వేదద్వారం ఋగ్వేద ద్వారములలో గాయశాలలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించారు. 42వ మహా అన్నదానంలో దాతలుగా డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ, చంద్రకళ, గూడూరు వాస్తవ్యులు ఉసిరిక్కపల్లి వెంకటేశ్వర్రావు వసుధ, అనంతుల రామనారాయణ రాజకళ, మాంటిసోరి స్కూల్ యాజమాన్యం ఎర్ర జగన్మోహన్రెడ్డి, ఊర్మిళ వెంకటరమణారెడ్డి, స్వప్న, సిరికొండ వినోద్కుమార్, వసుధ, గట్టపర్తి రాజేందర్, త్రివేణి దారవత్ దస్తరు పర్వత మని ఈశ్వర వీరభద్రనాయక్, బోకే రాజు, భూక్య ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి ఇష్టంతో చదివితేనే ఉత్తమ ఫలితాలు



దుగ్గొండి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో బుధవారం గణితం మండల స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. గణితం అంటే విద్యార్థులు భయపడవద్దన్నారు. ఉపాధ్యాయులు సులభతరంగా విద్యార్థులకు బోధించాలన్నారు. లెక్కలతో ఏ పనినైనా సాధించవచ్చన్నారు. విద్యార్థుల టాలెంట్ టెస్ట్ పరీక్షలు రాస్తే జ్ఞానాన్ని పెంపొంది చుకోవచ్చన్నారు. ఇంగ్లీషుమీడియంలో దుగ్గొండి విద్యార్థులు మొదటి బహుమతి హారిక, రెండో బహుమతి ఆకాష్, మల్లంపల్లి, విద్యార్థులు మూడో బహుమతి సమత, తెలుగు మీడియంలో మొదటి బహుమతి కస్తూర్బా విద్యార్థిని నవ్యశ్రీ, రెండో బహుమతి పి.సరస్వతిలు గెలుపొందారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్కే. అహ్మద్, రావుల దేవేందర్ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మేయర్ అధ్యక్షతన బల్దియా కౌన్సిల్ సమావేశం

**4 ఎజెండా అంశాలకు అమోదం**

**నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ఘన సన్మానం**

*పోచమ్మ మైదాన్, డిసెంబర్ 27, ప్రభాత వార్త*

గ్రేటర్ వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశంలో ముందు ఉంచిన 4 ఏజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఇటీవల ఎమ్మెల్యేలుగా ఎన్నికై మొదటి సారిగా కౌన్సిల్‌కు హాజరైన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, హనమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజులను నగర మేయర్, కమిషనర్, కార్పొరేటర్లు, పూలు మొక్కలు అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభను ఉద్దేశించి మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ గ్రేటర్ పాలక సర్వసభనయ సమావేశానికి హాజరైన పరకాల, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్.నాగరాజు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, కార్పొటరేటర్లకు , అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమంత్రి వర్గంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖకు ప్రాతినిధ్యం లభించినందుకు వరంగల్ నగర ప్రజలు తరుపున శుభాకాంక్షలు తెలిపారు. తీర్మానాలతో ఇటీవల మరణించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు యుఎంఎస్ విభాగంలో ఒకరు, పబ్లిక్ హెల్త్ విభాగంలో ఇద్దరు మరణించగా



వారి ఒక్కో కుటుంబానికి రూ.1,50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా తీర్మాణం చేయడంతో పాటు నగరంలోని నీటి సరఫరాకు సంబంధించి మూడు ఫిల్టర్ బెడ్లకు కొత్త పంపు సెట్లు, గేట్‌వాల్స్ పైప్‌లైన్ వాటి మరమ్మతులకు గాను 193.34 టెండర్ విభాగానికి తీర్మానాన్ని ఆమోదించడం జరిగింది. 2021 మే నెలలో ప్రస్తుత పాలక వర్గం కొలువు తీరిందని, గడిచిన రెండున్నర సంవత్సరాల్లో వరంగల్ మేయర్ అభివృద్ధి కోసం పాలక వర్గం పని చేసిందని, రానున్న రెండున్నర సంవత్సరాల్లో మంత్రి వర్యులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభుల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనలు చేపడతాఎమని ఆశిస్తున్నామని అన్నారు. వరంగల్ స్మార్ట్ సిఈగా ముందుకు వెళ్లతున్నదని, రానున్న రోజుల్లో ప్రతి ఇంటికి ప్రతిరోజు 24 గంటల తాగునీరు సరఫరా చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లతూ, నగరంలోని 66 డివిజన్లలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుదామని, అంతేకాకుండా నూతనంగా ఎన్నికైన మంనరతి వర్యులు,పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, మరియు కార్పొరేటర్లు అందరి సహకారంతో వరంగల్ నగరాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెడతామని అన్నారు కరోనా కేసులు పెరుగుతున్న తరుణంలో నగర పరిధిలోని అన్ని వార్డుల్లో పటిష్ట కార్యచరణ ప్రణాళిక ద్వారా పారిశుధ్యం క్రమం తప్పకుండా నిర్వహించాలని మేయర్ అధికారులను ఆదేశించారు. పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా తన సహకారం సంపూర్ణంగా ఉంటుందని, అదేవిధంగా పరకాల నియోజకవర్గంలోని మూడు డివిజన్లు జిడబ్ల్యుఎంసిలో ఉన్నాయని, వాటి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. త్వరంలో అగ్రంపాడు, జాతర జరగనున్న దృష్ట్యా హైమాస్ట్ స్థంభాలకు దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరమైన వరంగల్‌ను కలిసి కట్టుగా అభివృద్ధి చేద్దామన్నారు. వివిధ గ్రాంట్ల కింద రావల్సిన నిధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని, మొదటి ప్రాధాన్యత వరంగల్ పట్టణ సంపూర్ణ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేద్దామన్నారు. భద్రకాళి చెరువులో గుర్రపు డెక్కను తొలగించాలని ఆయన కోరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు మాట్లాడుతూ జడబ్ల్యుఎంసిలో వర్ధన్నపేట నియోజకవర్గంలోని 13 డివిజన్లు ఉన్నాయిన వాటి అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని అన్నారు. ఐనవోలు జాతరకు బల్దియా తరుపున సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియాలో వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఎన్‌పిడిసిఎల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్

*భూపాలపల్లి రూరల్, డిసెంబరు 27 ప్రభాతవార్త:*



భూపాలపల్లి మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వై. శ్రీనివాస్‌ను.. భూపాలపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తహసీల్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అలాగే, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బెంబడి సురేష్, తోట రంజిత్, బామండ్లపల్లి అశోక్, బౌతు విజయ్‌కుమార్, దుర్గం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఆర్మీ సైనికుడి కుటుంబానికి పరామర్శ



*భూపాలపల్లి రూరల్, డిసెంబరు 27 ప్రభాతవార్త:*

భూపాలపల్లి మండలంలోని కొంపెల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ ఆర్మీ సైనికుడు రొంటాల విప్లవేందర్‌రెడ్డి కుటుంబాన్ని బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులు సామల మధుసూదన్‌రెడ్డి, ఎరుకల గణపతి తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలపై సమావేశం

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*

మండలంలోని లోతువాగు గ్రామ పంచాయతీ రైతువేదికలో ప్రజాపాలన గ్రామసభల నిర్వహణ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ భూక్యా సోనా పాల్గొని ప్రజాపాలన ధరఖాస్తులను ఆవిష్కరించారు. అధికారులు సమన్వయంతో లబ్దిదారుల నుంచి ధరఖాస్తులు స్వీకరించుకోవాలని లబ్దిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, గ్రామస్థాయి, మండల స్థాయి అధికారులు చూడాలని ముందు రోజే టంకా కొట్టించి లబ్దిదారులకు ధరఖాస్తులు అందించాలని కోరారు. మండల ప్రత్యేక అధికారి మనోహర్, ఎంపీవో శ్రీనివాస్, ఎస్సై సంతోష్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జీనత్‌కుమార్

*గార్ల, డిసెంబర్27 ప్రభాతవార్త:*

గార్లమండల నూతన ఎస్సైగా నిమ్మతోట జీనత్‌కుమార్ బుధవారం స్థానిక రక్షకభట నిలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. మరిపెడ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తు బదిలి నిమిత్తం గార్ల మండలానికి వచ్చి జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించారు. గార్లమండలంలో ఎస్సైగా విధులు నిర్వర్తించిన బాణోత్ వెంకన్న బదిలీపై మహబూబాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్ళారు. ఈసందర్భంగా నూతన ఎస్సై జీనత్‌కుమార్ మాట్లాడుతు ఫ్రెండ్లీ పోలీస్ విధానంలో ప్రజలకు సేవలందిస్తామని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టరిత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫ్రెండ్లీ పోలీస్ విధానంలో మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు రాజకీయ పార్టిలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## ఏసిపికి కిషన్‌కు ప్రశంసా పత్రం

**అందజేసిన కమిషనర్**

*పోచమ్మ మైదాన్, డిసెంబర్ 27, ప్రభాత వార్త*



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విధి నిర్వహణకు కట్టుబడి ఎటువంటి తారతామ్యలకు తావులేకుండా తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించిన వరంగల్ ఏసిపి బోనాల కిషన్‌కు ఉత్తమ ప్రతిభ ప్రశంసా పత్రాన్ని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ అందజేశారు. బుధవారం శుభం గార్డెన్‌లో జరిగిన పోలీసు సమావేశంలో ఈ ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎసిపి బోనాల కిషన్ మాట్లాడుతూ తనకు సహకరించిన పోలీసు బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు, అడిషనల్ డిసిపి, ఏసిపిలు, ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## మహాపడి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

*పోచమ్మ మైదాన్, డిసెంబర్ 27, ప్రభాత వార్త*



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 39వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కొమ్మిని నరేష్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. అభిషేకాలుతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి, గురుస్వామి కొమ్మిని రాజేందర్, వొగిలిశెట్టి అనిల్, బజ్జూరి వాసు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి మండల పూజా మహోత్సవాలు

**- హోమగుండం కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు**

*పాల్వంచ, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*

అయ్యప్పస్వామి మండల పూజా మహోత్సవాలు, హోమగుండం కార్యక్రమాలను మంగళవారం రాత్రి నిర్వహించారు. పాల్వంచలోని అయ్యప్పస్వామి దేవాలయంలో మండల పూజను ఘనంగా నిర్వహించగా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఆలయ పూజారి మాధవన్ నంబూద్రి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పలు అగ్ని పునీతులు అయిన అనంతరం అయ్యప్పల భజన, పాటలతో అక్కడి ప్రాంగణం స్వామివారి నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మేడిది సంతోష్‌గౌడ్, మిర్యాల కమలాకర్, కాల్వ భాస్కర్,నాగేంద్ర స్వామి, రాజలింగం స్వాములు పాల్గొన్నారు.

## నేరుగా వచ్చి కేవైసీ చేస్తాం... ఆందోళన చెందవద్దు

*పాల్వంచ, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణంలోని ప్రశాంతికాలనీలో నిర్వహించిన ఈ కేవైసీని కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతంగా పూర్తి చేస్తామని పౌర సరఫరాలసంస్థ గ్యాస్ ఆఫీస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ అన్నారు. ఎవరూ ఆందోళన చెందవద్దని, నేరుగా వచ్చి కేవైసీ చేస్తామని, ప్రజలు ఇబ్బందులు పడకూడదని అన్నారు. పాల్వంచలో 26 వేల కనెక్షన్లు ఉన్నాయని, ఇప్పటి వరకు 6 వేల కనెక్షన్లు పూర్తి చేశామని, మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ప్రజలు ఆఫీసుల వద్దకు వచ్చి ఇబ్బందులు పడకూడదని అన్నారు.

# ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మహబూబాబాద్,డిసెంబర్27,(ప్రభాతవార్త)** రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలనను నియోజకవర్గ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని 23,24,25వ వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారి అవసరాలను గుర్తించి త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వార్డుల్లో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తానన్నారు. కాలనీవాసులకు సమస్యలంటే తన దృష్టికి తీసుకరావాలని తద్వారా వాటి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు.



కాలనీ సమస్యలపై కాలనీవాసులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ది శూన్యం అని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా నియోజకవర్గ పరిస్థితి ఉందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అభివృద్దిదిశలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీ చేసిన అరాచకాలు ప్రజలు చరమగీతం పాడారన్నారు. నేటి నుండి జిల్లాలోని ప్రతి గ్రామంలో 8రోజుల పాటు పార్టీలకు అతీతంగా ప్రజా పాలన నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పార్టీ నాయకులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే దంపతులను సన్మానించిన వారిలో ఎండి.ముస్తాఫా, అంజద్(అంజు)లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా జాయింట్ సెక్రటరీ సూరనేని రాము, హమీద్, ఖాజా, వెంకటరమణ, అహ్మద్, రాధ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**మరిపెడ,డిసెంబర్27,(ప్రభాతవార్త)** తెలంగాణ రాష్ట్రంలోనికాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ మున్సిపల్ కమిషనర్ ఏ.రాజు కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నేడు 1వ వార్డు దుబ్బతండా, 2వ వార్డు వారు కస్నాతండాలో, 15వ వార్డు వారు ఉదయం దక్నతండాలో, 6వ వార్డువారు మధ్యాహ్నం ఆర్.జె.ఆర్.ఎం కాలేజిలో, 29వ తారీఖున 3వ వార్డు వారు ఉదయం ఆడిటోరియంలో, 5వ వార్డు వారు మధ్యాహ్నం లోక్యతండా అంగన్వాడీ స్కూల్లో, 4వ వార్డు వారు మధ్యాహ్నం ఎస్టీ కాలేజి, 7వ వార్డు వారు ఉదయం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, 30వ తేదీన 8వ వార్డు వారు ఉదయం కూన్యతండా అంగన్వాడీకేంద్రంలో, 10వ వార్డు వారు మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయంలో, 9వ వార్డు వారు మధ్యాహ్నం కార్గిల్సెంటర్ ఎస్సి హాస్టల్లో, 11వ వార్డు వారు మరిపెడ ఎస్సి కమిటి హాల్లో, 2వ తేదీన 14వ వార్డు వారు మధ్యాహ్నం సెయింట్ అగస్టిన్ పాఠశాలలో, 13వ వార్డు వారు మధ్యాహ్నంజూనియర్ కళాశాలలో అర్హులైన లబ్దిదారు లందరు తమ దరఖాస్తు ఫారాలను సంబందిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. కేటాయించిన తేదీలలో అర్హులందరు తమ దరఖాస్తు ఫారాలను అధికారులకు అందజేసి సహకరించాలని కోరారు.

# నేడు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



**మహబూబాబాద్,డిసెంబర్27,(ప్రభాతవార్త)** మహబూబాబాద్ జిల్లాలో నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని గ్రామ ప్రజలు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాల న్నారు. మున్సిపాలిటికేంద్రంలో పలు వార్డుల్లో కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. గ్రామాలకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రతి వందమందికి ఒక కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 40టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9టీంలను మున్సిపాలిటి కేంద్రాలకు కేటాయించడం జరిగిందని రోజుకు రెండు చొప్పున 98సభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు ఫారాన్ని ప్రతి గ్రామ పంచాయతీకి పంపించడం జరిగిందని ఎవరు కూడా ఆందోళన చెందవద్దన్నారు. నాలుగు పేజీలో దరఖాస్తు ఫారం ప్రతి కుటుంబానికి ఇవ్వడం జరుగుతుందని అందులో కుటుంబ వివరాలు పూర్తి చేయాలని నాల్గవ పేజిలో ఉన్న రశీదును సంబందిత అధికారినుండి పొందాలన్నారు. ప్రతి ఒక్కరు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్కార్డు, రేషన్కార్డు జీరాక్స్లను తప్పనిసరిగా జతపర్చాలని తెలిపారు. దరఖాస్తు ఫారాలను నింపడానికి అంగన్వాడీ సిబ్బందిని కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక స్పెషల్ ఆఫీసర్ను పంపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ పూర్తి అయిన తర్వాత కూడా 8పనిదినాలలో గ్రామ సిబ్బంది నుండి ఫారంను స్వీకరించడం జరుగుతుందని ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో సభలు ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని వృద్దులకు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 18మండలాల్లో 461గ్రామ పంచాయతీలలో, 22మున్సిపాలిటిలలోని అర్హులైన ప్రజలందరు ఈ 5గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పి సీఈవో రమాదేవి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలు మోసపోవద్దు: ఎమ్మెల్యే



### పజాపాలన దరఖాస్తులు ఇంటికే వస్తాయి

**మహబూబాబాద్,డిసెంబర్27,(ప్రభాతవార్త)** నేటి నుండి జిల్లా అంతటా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజల అవసరాల నిమిత్తం ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకి ప్రజాపాలన దరఖాస్తులు ఉచితంగా గవర్నమెంట్ వారు ప్రజలకు పంపించారన్నారు. నాలుగు పేపర్లుగా ఉన్న ప్రజా పాలన దరఖాస్తులను ప్రభుత్వం నిర్ణయించిన విధంగా నాలుగవ పేపర్ కిందభాగంను మీ గ్రామానికి వచ్చే ప్రభుత్వ ఉద్యోగి మీరు సమర్పించిన దరఖాస్తుకు మీకు రశీదు కాపి ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలు జీరాక్స్ సెంటర్లలో దొరికే జీరాక్స్ కాపీలను తీసుకొని మోసపోకూడదని ప్రభుత్వం అందించే కలర్ జీరాక్స్తోకూడిన ఒక జంట పేపర్ తీ ని ం క లొ చ్చి అందులోనే అన్ని ఆరు గ్యారెంటీలకు న ం బ ం ధ ం చి న అవసరాలు అందులోనే ఉంటాయన్నారు. నియోజకవర్గ ప్రజలు ఇతరులు చెప్పే మాటలు విని మోసపోవద్దని ప్రభుత్వం ఇచ్చిన దరఖాస్తునే తీసుకొని పూర్తిచేసి ఇవ్వాలని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరికి తీవ్ర గాయాలు

**కురవి,డిసెంబర్27,(ప్రభాతవార్త)** రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కురవి నుండి అయ్యగారి పల్లి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాలు ఒకదానికి ఒకటి ఢీకొనడంతో కురవి శివారు వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మధు అనే వ్యక్తికి తీవ్ర గాయాలైయ్యాయి. ఈ రెండు వాహనాలలో చింతపల్లికి చెందిన రాంబాబు అనే వ్యక్తి వాహనం నెం.టిఎస్.26-హెచ్5302నెంబరు గల బండిని ఢీకొట్టడంతో వేరే వాహనంపై వెళ్తున్న వ్యక్తి మధుకు తీవ్ర గాయాలయ్యాయి.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# మెగా లోక్ అధాలత్ను సద్వినియోగం చేసుకోవాలి



**మహబూబాబాద్,డిసెంబర్27,(ప్రభాతవార్త)** మహబూబాబాద్ జిల్లా కోర్టులో ఈ నెల 30న నిర్వహించే మెగా లోక్ అధాలత్ను కేసులు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖరప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా పెండింగ్లో ఉన్న కేసుల తాలుక బాధితులు రాజీ చేసుకొని కేసులను కొట్టివేయించుకోవాలన్నారు. పగలు, ప్రతీకారాలకు పోకుండా సమన్వయంతో ఆలోచించి ఇరు వర్గాలు లోక్ అధాలత్లో పాల్గొని తమ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ట్రాఫిక్ చలాన్లపై ఇచ్చిన రాయితీలను కూడా ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. బస్సుకు 90శాతం, కారు, జీపులకు 60శాతం, ద్విచక్ర వాహనాలకు 80శాతం రాయితీని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పలు సంస్థలకు చెందిన ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా లోక్ అదాలత్లో పాల్గొంటున్నందున యాక్సిడెంట్లు అయిన వారు కూడా ఇందులో పాల్గొని ఇనూరెన్స్ సౌకర్యం ఉన్నవారు పొందవచ్చన్నారు. త్వరితగతిన కేసులను పూర్తిచేసుకుంటే క్లైమ్ ద్వారా వచ్చే క్లైమ్ రోడ్డున పడ్డ కుటుంబాలకు ఆసరా అవుతుందన్నారు. కోర్టు ఫీజులు కూడా రిటర్న్ చేయబడుతాయన్నారు. బార్యభర్తల మధ్య గొడవలు ఉన్నవారు కూర్చొని మాట్లాడుకుంటే సఖ్యత ఏర్పడే అవకాశం ఉందన్నారు. తెలిసి తెలియక కొట్లాడుకుంటే అట్టి విషయాలను శాంతియుతంగా ఆలోచిస్తే అన్ని సమస్యలకు మార్గం ఉంటుందన్నారు. కేసుల పరిష్కారంతో ప్రశాంత జీవనం గడిపేందుకు వీలుందని జీవన మార్గం సుగమంగా కుటుంబ సభ్యులతో స్నేహాభావంతో ప్రజలందరు సంతోషంగా గడిపే విధంగా మన జీవితాలను ఎంచుకోవాలని ఆయన తెలిపారు. ఆయన వెంట సీనియర్ సివిల్ జడ్జి సురేష్ ఉన్నారు.

# నేడు కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



**మహబూబాబాద్,డిసెంబర్27,(ప్రభాతవార్త)** జాతీయ కాంగ్రెస్పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం జిల్లా డిసిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని డిసిసి జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్చందర్రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే మురళినాయక్ హాజరవుతారని అన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# జిల్లా ఎస్పిని మర్యాదపూర్వకంగా కలసిన రూరల్ ఎస్సై దీపిక



**మహబూబాబాద్నెహ్రసెంటర్,డిసెంబర్27,(ప్రభాతవార్త)** మహబూబాబాద్ టౌన్ ఎస్సైగా విధులు నిర్వహించిన దీపిక మహబూబాబాద్ రూరల్ ఎస్సైగా బదిలీకాగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం జిల్లా ఎస్పి సంగ్రామ్సింగ్జి పాటిల్ను మర్యాదపూర్వకంగా కలసి మొక్కను బహుకరించారు.

## మరిపెడ ఎస్సైగా తాహిర్బాబా



**మరిపెడ,డిసెంబర్27,(ప్రభాతవార్త)** మరిపెడ ఎస్సైగా తాహిర్బాబా బుధవారం పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన నిమ్మతోట జీనత్కుమార్ గార్ల ఎస్సైగా బదిలీ కాగా మహబూబాబాద్ టౌన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న తాహిర్ బాబా మరిపెడ ఎస్.హెచ్.వోగా బాధ్యతలు చేపట్టారు. చట్టానికి లోబడి ప్రజలుతమజీవితాలను ప్రశాంతంగా జీవించాలన్నారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకుప్రజలతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనని అన్నారు. తప్పుచేసిన వారిని ఎంతటి వారి నైనా ఉపేక్షించేది లేదన్నారు. పిఎస్ సిబ్బంది ఎస్సైకి బోకే అందజేసి స్వాగతం పలికారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

పెద్దవంగర,డిసెంబర్27,(ప్రభాతవార్త

పాలకుర్తినియోజవకవర్గంలో పెద్దవంగర మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన బత్తోజు వెంకటలక్ష్మి, బ్రహ్మాచారి, పిట్టల పారిజాతం-రాజు, ఉప్పరగూడెం గ్రామానికి చెందిన పాశం యాకమ్మ బుచ్చిరాములు లబ్ధిదారులకు రాయపర్తి మండల పరిషత్ కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినిరూప్సీ రెడ్డిలు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకాలు పేదలకు వరం అని పెళ్లి చేసుకున్న పేదింటి ఆడబిడ్డలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ లష్కర్,



మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్, మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, చిలుక దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో అందరూ భాగస్వాములు కావాలి

### - డీఏవో వినోద్‌కుమార్

బచ్చన్నపేట, డిసెంబరు 27 (ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలనలో అధికారులు, ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో పంచాయతీ కార్యదర్శులు, అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల 28 (గురువారం) నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామాలలో సభలను నిర్వహిసానతరని, ప్రభుత్వం అందచేయనున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఒకే ఫారంలో దరఖాస్తు చేసుకోవాలని అందుకు గానూ అవసరమైన ఏర్పాట్లను కూడా చేశామన్నారు. ఆయా గ్రామాల అధికారులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, కృష్ణంరాజు, తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, మండల స్పెషల్ ఆఫీసర్లు ఇస్మాయిల్, బాలక్రిష్ణ, అంగన్‌వాడీలు పలువురు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను వినియోగించుకోవాలి

### -ఎంపీడీవో రఘురామకృష్ణ

బచ్చన్నపేట, డిసెంబరు 27 (ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాలను మండలంలోని అర్హులైన ప్రజలు అందరూ వినియోగించు కోవాలని ఎంపీడీవో రఘురామకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తులను తీసుకోవడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయించామన్నారు. నేడు (గురువారం) 28న ఆలింపూర్, బచ్చన్నపేట, బసిరెడ్డిపల్లి, 29న పోచన్నపేట, బండనాగారం, లక్ష్మాపూర్, 30న చిన్నరామన్‌చర్ల, గోపాల్‌నగర్ కొన్నె, దబ్బగుంటపల్లి, జనవరి 2న కేసిరెడ్డిపల్లి, బోనకొల్లూరు, కట్కూరు, వంగ సుదర్శన్‌రెడ్డినగర్, 3న కొడ్వటూరు, ఇటుకాలపల్లి, రామచంద్రాపురం, నక్కవానిగూడెం, 4న నాగిరెడ్డిపల్లి, గంగాపూర్, లింగంపల్లి, మన్సాన్‌పల్లి, 5న తమ్మడపల్లి, నారాయణపురం, పడమటికేశ్వాపూర్, సాల్వాపూర్ గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి దరఖాస్తులను తీసుకుంటామని తెలిపారు.

## విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన రాపోలు శేషారెడ్డి

చిల్పూర్, డిసెంబరు 27 (ప్రభాతవార్త :




స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో బుధవారం రోటరీ క్లబ్ శాశ్వత సభ్యులు రాపోలు శేషారెడ్డి తాటికొండ జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థినిలకు 22సైకిళ్ల పంపిణీ చేశారు. సైకిళ్ల పంపిణీ చేసిన రాపోలు శేషారెడ్డికి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో తాటికొండ ప్రభుత్వ పాఠశాల మాజీ విద్యాకమిటీ చైర్మన్ ఐలోని సుధాకర్‌గౌడ్, హెచ్ఎం కె.రాజేందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జోనల్‌స్థాయి క్రీడల్లో రెడ్యాల ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్27,(ప్రభాతవార్త

ఈ నెల 20,21,22 తేదీల్లో ఐటిడిఏ ఏటూరునాగారం కొమురంభీం మిని స్టేడియంలో జరిగిన జోనల్‌స్థాయి క్రడలు అండర్-14,అండర్-17 విభాగంలో మండలంలోని రెడ్యాల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాలలో జె.వందు 10వ తరగతి, బి.సింహాద్రి, ఎం.విఘ్నేష్‌లు క్రీడల్లో ప్రతిభ కనభర్చి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్-14విభాగంలో కె.సంతోష్ 8వ తరగతి ఖో-ఖో విభాగంలో ప్రతిభ కనభర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ప్రతి యోడాది పాఠశాల నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో సుమారు 10మంది పాల్గొంటున్నట్లు హెచ్.ఎం తెలిపారు. విద్యార్థుల ఎంపికలో మంచి శిక్షణ ఇచ్చిన పిడి డి.మోహన్‌నాయక్, పిఈటి ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు కె.వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు హిరాసింగ్, వెంకన్న, సదర్, కిషన్, వెంకటలక్ష్మిలు విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు వచ్చేనెల 4 నుండి 6వరకు భద్రాచలంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రతిభ కనభర్చిన విద్యార్థులను ఐటిడిఏ అక్షిత్, జిల్లా డిడి ఎర్రయ్య, ఎటిడివో సత్యవతిలు అభినందించారు. ఇకముందుకూడా జాతీయ స్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు.



# తొర్రూరు వార్త

## వాకర్ కాలువ అంజయ్యకు సన్మానం

నెల్లికుదురు, డిసెంబర్ 27, (ప్రభాతవార్త



వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ విశాఖ పట్టణంలో నందు నిర్వహించిన వాకర్స్ పోటీలో ప్రథమ బహుమతి పొందిన కాలువ అంజయ్యను నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ జూనియర్ లెక్చరల్,ప్రస్తుతం గీసుగొండ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న పులి ప్రసాద్‌తోపాటు కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రావు ఘనంగా సన్మానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వాకింగ్ పోటీలో 55 నుండి 60సంవత్సరాల వయస్సు వారిలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కాలువ అంజయ్య ప్రథమ బహుమతితో గెలుపొందడం కళాశాలకే గర్వకారణం అన్నారు. వాకర్స్ కు అంజయ్య ఆదర్శనీయుడని కొనియాడారు.

## దొడ్డి కొంరయ్య విగ్రహావిష్కరణ

ఇనుగుర్తి, డిసెంబర్ 27, (ప్రభాతవార్త



మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో యాదవ యంగ్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం దొడ్డి కొంరయ్య విగ్రహావిష్కరణ చేశారు. కాగ ఈ విగ్రహాన్ని సూరబోయిన యాకయ్య అధ్యక్షతన, డిప్యుటీ కలెక్టర్ వాసం రామ్మూర్తి తల్లి వాసం లింగమ్మ, పిఎంపిఏస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ పాల్గొని వారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య, జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్, గ్రామ సర్పంచ్ చీకటి ప్రవీణ్, ఎంపిటీసి కదిరే జగన్, ఇనుగుర్తి ఎస్ గౌరవ అధ్యక్షులు చిన్నాల కట్టయ్య ,యాదవ, గొల్ల, కురుమసంఘం నాయకులు, సభ్యులు, యంగ్‌స్టార్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ సరస్వతి

తొర్రూరు,డిసెంబర్ 27,(ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రజాపాలన లో భాగంగా వివిధ సంక్షేమ పథకాలను ఐదు గ్యారెంటీలను ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో దరఖాస్తుల స్వీకరణ నేటి నుంచి జనవరి 06 వరకు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సరస్వతి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో సభలు నిర్వహించడం జరుగుతుందని ప్రతిరోజు రెండు వార్డులలో రెండు టీమ్స్ కమిషనర్, మేనేజర్ ఆధ్వర్యంలో ఉదయం రెండు మధ్యాహ్నం రెండు వార్డుల్లో సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 28వ తేదిన 1,2,3,4 వార్డులలో 29న,5,6,7,8 వార్డు లు 30న,9,10,11,12 జనవరి 02న,13,14,15,16వ వార్డులలో నిర్వహించడం జరుగుతుంది తెలిపారు. డిసెంబర్ 28 తారీకు నుండి జనవరి 6వ తారీఖు వరకు దరఖాస్తులు వార్డుల వారిగా అధికారులు తీసుకుంటారని తెలిపారు. కావున పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చిన్నారి వైద్యం కోసం ఆర్థిక సాయం

**గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

అనారోగ్యంతో ఉన్న స్థానిక శివాలయ పూజారి సతీష్‌పాండే పదినెలల కూతురు శ్రీజి వైద్యం కోసం హిందుమిత్ర గ్రూపుకు చెందిన సభ్యుల ద్వారా విరాళంగా సేకరించిన రూ.51వేలు మంగళవారం పూజారికి అందజేసారు. ముంబై లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఖరీదైన వైద్యం చేయించేందుకు ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న పూజారి పరిస్థితిని తెలుసుకొని ఆర్థికసాయం కొరకు హిందుమిత్ర వాట్సాప్ గ్రూప్ ద్వారా కోరిన వెంటనే చాలా మంది సభ్యులు స్పందించి తమ శక్తిమేరకు సాయమందించినట్లు హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్, కేబుల్ డిష్ యజమాని కమటం సంతోష్ తెలిపారు. ఆర్థికసాయమందించేందుకు దయార్ధ హృదయంతో ముందుకొచ్చిన సభ్యులందరికీ ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.



అరవింద విద్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాల్సాని వేణుమాధవరెడ్డి, పోతరాజు కట్టయ్య, మంతపురం నర్సయ్య, నల్లతీగల మహిపాల్ పాల్గొన్నారు.

## శివాలయంలో రుద్రాభిషేకం



**గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

పవిత్ర మార్గశిర మాసంలో ఆరుద్ర నక్షత్రం ప్రవేశించిన బుధవారం రోజు స్థానిక సనాతన శివాలయంలో రుద్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక, మార్గశిర మాసాలను శివ కేశవులకు ప్రీతిపాత్రమైనవిగా భక్తులు భావించి అదే పవిత్ర భావంతో పూజాదికాలు నిర్వహిస్తారు. నెలంతా కర్తీకమాస ఉత్సవాలు నిర్వహించిన శివాలయంలో మార్గశిర మాసంలో వచ్చే ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శివాలయంలోని గర్భగుడిలో ఉన్న శివలింగానికి రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేకపూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, సురేందర్‌రెడ్డి, యుగంధర్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**దుగ్గొండి, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన గుంపెల్లి సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని బుదవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుదవారం పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెసుకున్నారు. ఈ పరామర్శలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెష్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గిన్నెస్వామి, దొడ్డ రమేష్, బొనగాని ఆగయ్య, సౌడారపు బాలయ్య, పెండ్యాల సాంబయ్య, సౌడారపు రాజు, రడం రాజేందర్, కొత్తపెల్లి రాజమౌళి, బైరి నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల కొరకు ధరఖాస్తులు చేసుకోండి

**గంగారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**



కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీ పథకాల ద్వారా లబ్దిపొందేందుకు గంగారం మండలంలోని నిరుపేద కుటుంబాల వారు తమ ధరఖాస్తులు అధికారులకు అందజేయాలని ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి మాట్లాడుతూ 138 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అభయహస్తం కింద సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల అమలుకు రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈమేరకు ఈనెల 28 నుండి ధరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, ప్రతి గ్రామంలో ఉన్న ప్రజలు మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, చేయూత పథకాల ద్వారా లబ్దిపొందేందుకు ధరఖాస్తు చేసుకోవాలని ఎంపిపి కోరారు. అర్హులైన వారందరూ ధరఖాస్తు చేసుకునే విధంగా ఆయా గ్రామాలలోని కాంగ్రెస్‌పార్టీ నాయకులు కృషి చేయాలని కోరారు.

## అగ్నిప్రమాదంలో గాయపడిన బాలికకు సాయం



**గంగారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

చలిమంట వద్ద ప్రమాదవశాత్తు శరీరం కాలి గాయపడిన కొత్తగూడ మండలం బక్కచింతలపల్లి గ్రామానికి చెందిన బాలక రజిత వైద్య చికిత్స కోసం గంగారం మండలంలోని కోమట్లగూడెం కోదండరామ సేవాకమిటి ఆధ్వర్యంలో రూ.60 వేల ఆర్థికసాయమందించారు. అదేవిధంగా మంత్రి సీతక్క సూచన మేరకు సేవాకమిటి సభ్యులు, నర్సంపేట శుభమస్తు షాపింగ్‌మాల్ అధినేత శ్రీరాం కిరణ్‌తో పాటు అతని స్నేహితుల బృందం సేవాకమిటి అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి బాలికను అందులో మెరుగైన వైద్యం కొరకు వరంగల్‌లోని అజరా ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఛైర్మన్ సైప సురేష్, ప్రతాపని శ్రీకాంత్, మలే రాజేష్, దుర్గం వెంకటేశ్వర్లు, పల్లె సురేష్, ముత్తయ్య, జంగాల వినయ్ పాల్గొన్నారు. కాగా తమకు సాయపడుతున్న మంత్రి సీతక్కతో పాటు కోదండరామాలయ సేవా కమిటికి రజిత తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.




## మృతుడి కుటుంబానికి సర్పంచ్ సాయం



**గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

గూడూరులోని శివాలయ ప్రాంతానికి చెందిన పాండవుల ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ బుధవారం పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య దశదిన కర్మల నిర్వహణకు 50 కేజీల బియ్యం కుటుంబ సభ్యులకు అందజేసారు. సర్పంచ్ వెంట యాదగిరి, మల్లేష్ పాల్గొన్నారు.

## గూడూరు సెకండ్ ఎస్ఐగా ప్రవల్లిక

**గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

గూడూరు పోలీస్‌స్టేషన్ సెకండ్ ఎస్ఐగా ఆర్ ప్రవల్లిక బుధవారం భాధ్యతలు చేపట్టారు. మహబూబాద్ జిల్లా కేంద్రంలో పోలీస్ భరోసా విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వహించిన ప్రవల్లికను గూడూరు సెకండ్ ఎస్ఐ గా నియమిస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేసారు. కాగా గతంలో ఇక్కడ రెండవ ఎస్ఐగా విధులు నిర్వహించిన వంశీధర్ వారం రోజుల క్రితం కేసముద్రం ఎస్ఐగా బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. కాగా ఆ స్థానంలో ప్రవల్లిక బుధవారం గూడూరు సిఐ ఫణిధర్ ముందు రిపోర్టు చేసి భాధ్యతలు చేపట్టారు.

## ఆధార్ కేంద్రాల సంఖ్య పెంచాలి

**గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండల జనాభాకు అనుగుణంగా మండలంలో ఆధార్ కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేయాలని ఎంసిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పానుగంటి నర్సయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఆధార్ కార్డుల జారీ, మార్పులు, చేర్పులకు సంబంధించి ప్రస్తుతం గూడూరులో ఒకటే కేంద్రాన్ని నిర్వహిస్తుండడం వల్ల మండలం నలుమూలల నుండి ఆధార్ పనుల కొరకు వస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నర్సయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాల ద్వారా లబ్దిపొందేందుకు ప్రభుత్వం అన్ని పథకాలకు ఆధార్‌ను అనుసంధానం చేయడంతో ధరఖాస్తుదారులు ఆధార్ కేంద్రాలకు పరుగులు పెడుతున్నారని, ఆధార్ కేంద్రం ఒకటే ఉండడం వల్ల రద్దీ ఎక్కువవుతున్నదని, దానివల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారని, దీనిపై జిల్లా కలెక్టర్ ధృష్టి సారించి మండలంలోని జనాభాకు అనుగుణంగా మరో నాలుగు ఆధార్ కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేయాలని నర్సయ్య విజ్ఞప్తి చేసారు.

## విద్యుద్ఘాతంతో గొర్రెపోతు మృతి

**కేసముద్రం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని రాజీవ్‌నగర్‌తండాకు చెందిన లకావత్ రెడ్యా గొర్రెల మందలో ఒక గొర్రెపోతు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందింది. రోజులాగే గొర్రెల మందను మేతకు తోలుకుపోగా అందులో ఒక గొర్రెపోతు రంగాపురం శివారులోని ఓ వ్యవసాయబావి వద్ద విద్యుద్ఘాతానికి గురై మృతి చెందినట్లు రెడ్యా తెలిపాడు. విద్యుత్ స్థంభం నుండి మోటారుకు అమర్చిన సర్వీస్‌వైరుకు గొర్రెపోతు తగలడం వల్ల విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిందని, గొర్రెపోతు విలువ రూ.19 వేలు ఉంటుందని భాధితుడు తెలిపాడు. తనకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేసాడు.

# మత్తు పదార్థాల రహిత కమీషనరేట్ మనందరి లక్ష్యం

మొదటి పేజి తరువాయి

ప్రభాతవార్త- బాలసముద్రం: మత్తు పదార్థాల రహిత కమిషనరేట్‌గా వరంగల్ పోలీస్ కమీషనరేట్‌ను మార్చడమే మనమందరి ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమీషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ప్రస్తుతం సంవత్సరానికి సంబంధించి వరంగల్ పోలీస్ కమీషనర్ ఆధ్వర్యంలో వార్షిక నేర సమీక్షా సమా వేశాన్ని బుధవారం భీమారంలోని శుభ కళ్యాణ వేదికలో నిర్వహించారు. డీసీపీలు, అదనపు డిసిపిలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముం దుగా సుధీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన స్థితిగతులను పోలీస్ కమీషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి



తెలుసుకోవడంతో పాటు, కేసులను పూర్తి చేయ డంలో తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమీ షనర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ ముందుగా ఎన్నికలను విజయవంతం చేసి నందుకు అధికారులు, సిబ్బందికి పోలీస్ కమీ షనర్ అభినందనలు తెలిపారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లా డుతూ వృత్తిని దైవ ముగా భావించి మీ పనితీరులో మరింత రాణించా లని, ఎవరైనా విధుల్లో అల సత్వం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవు. ప్రజలతో మర్యాద పూర్వ కంగా వ్యవ హరిస్తూ పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్క రించడంలో అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు రవీందర్, అబ్దుల్‌బారి, సీతారాం పాల్గొన్నారు.

# ప్రజా ఆమోదంతో రెండు గ్యారంటీలను అమలు చేసాం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: ప్రజా ఆమోదంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగానే రెండు గ్యారంటీలను అమలు చేసామని మిగతా గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రజా పాలన కార్యక్రమం తీసుకున్నామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట నిల బెట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమం తీసుకుందన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు గ్రామ సభల ద్వారా ప్రజాపాలన దర ఖాస్తులు తీసు కుంటా మన్నారు. నిస్స హాయులకు సహాయం అందించడమే మా



ప్రభుత్వ లక్ష్యమన్నారు. సుదూర ప్రాంతాల నుంచి ప్రజాభవన్‌కు వచ్చి ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు ఇస్తున్నారు. గత పేదళ్లుగా ప్రజల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వాన్నే ప్రజల వద్దకు పంపిస్తున్నాం ఈ కార్య క్రమానికి విజయవంతంగా అమలు చేయా లంటే గడీల నుంచి పాలనను గ్రామాలకు చేర్చాలి. అందుకే మా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసు కుంది. ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు అందేలా చూసేందుకే ఈ కార్యక్రమమన్నారు. జనాభా ఎక్కువ ఉన్న గ్రామాల్లో దరఖాస్తు స్వీక రణకు కౌంటర్లు ఎంచుతున్నామన్నారు. గ్రామ పంచాయతీ కార్యక్రమాల్లోనూ కూడా దర ఖాస్తులు స్వీకరించే సదుపాయం కల్పిస్తు న్నామన్నారు. ఎనిమిది రోజుల తరువాత కూడా దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.

# పొగమంచు ప్రయాణాల పట్ల జాగ్రత్తలు పాటించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి: పొగమంచు వాతావరణంలో ప్రయాణాలు చేసేటప్పుడు వాహనదారులు జాగ్రత్తలు పాటించా లని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. పొగమంచు కారణంగా కనిపించ కపో వడంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్పీ కిరణ్ ఖరే వివరించారు. వాహన అతివేగాన్ని తగ్గించాలని, విజిబిలిటీ చాలా తక్కువగా ఉన్నప్పుడు పరిస రాలను అంచనా వేయడం కష్టంగా ఉంటుందని, వేగంగా ప్రయాణిస్తున్నట్లయితే రహదారి పరిస్థితులు వెంటనే అర్థం కాకపోవచ్చని, సాధ్య మైనంత వరకు వేగాన్ని తగ్గించా లని, దృశ్య మానత పరిమితిని మించి నడిపితే ఎదురుగా ఎవరైనా ఉన్నారో లేదో నిర్ధారించడం కష్టమవు తుందన్నారు. కనిపించని వాహనాలను వినికిడి ద్వారా గ్రహించే ప్రయత్నం చేయాలని, పొగ మంచు వాతావరణంలో డ్రైవింగ్ చేస్తున్న పుడు చెవులు గొప్ప ఆస్తిగా ఉంటా యన్నారు. దట్టమైన పొగమంచు సమయంలో దృశ్యమానత దెబ్బ తినవచ్చని, ట్రైర్లు;హారన్‌ల శబ్దాలు కని పించని వాహనాల నుండి దూరాన్ని అంచనా వేయ డంలో సహాయపడతాయన్నారు. కాబట్టి పొగ మంచులో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు వాహా నంలో సంగీతాన్ని నిలిపివేసి రహదారి శబ్దాలను వినాల న్నారు. పొగమంచులో డ్రైవింగ్ చేస్తున్న పుడు అత్యం ముఖ్యమైన విషయం అప్ర మత్తంగా



ఉండాలని దృష్టిని, స్వల్ప వ్యవధిలోనే ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంద న్నారు. ట్రాఫిక్, వాతావరణ పరిస్థితులపై దృష్టి పెట్టడం ప్రతి ఒక్క డ్రైవర్ బాధ్యత అని అన్నారు. కావున ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు.

# రేపటి నుండి జిల్లాలో ప్రజాపాలన సభలు

**-జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: హనుమకొండ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో, మున్సిపల్ వార్డులలో ఈ నెల 28వ తేది నుండి జనవరి 6వ తేది వరకు ప్రజా పాలన గ్రామ, వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి, రైతుభరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మొదలైన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామ, వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 8 రోజుల పాటు గ్రామ వార్డు సభలను నిర్వహిస్తుండగా ఇందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామ సభకు ముందు రోజు ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామ కార్యదర్శులు, ఇతర అధికారులు, దరఖాస్తు పత్రాలను ప్రజలకు అందజేస్తారని, దరఖాస్తు పత్రాలను నింపి ఆయా తేదీల్లో నిర్వహించే గ్రామ సభలలో అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజలు నింపిన దరఖాస్తు పత్రంలో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఫోటోతో జత చేసి అందించాలన్నారు. ఒకే దరఖాస్తు పత్రంలో ప్రభుత్వం ప్రకటించిన ఐదు పథకాలకు, లేదా ఏదైనా పథకానికి దరఖాస్తు చేసుకోవాల నుంటున్నారో వాటికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 8 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెంద వద్దన్నారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలని, అందుకోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, రోజుకు రెండు గ్రామాలలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు గ్రామ సభల ఏర్పాటుతో తగిన కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

# సంక్షేమ ఫలాలు అందరికి అందేలా చర్యలు తీసుకోవాలి

**ములుగు అడిషనల్ కలెక్టర్ డి. వేణు గోపాల్**

ములుగు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : ప్రజాపాలన సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకో వాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అడిషనల్ కలెక్టర్ డి. వేణు గోపాల్ తో



పాటు ఆర్డీఓ కె. సత్యపాల్ రెడ్డి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, అధికారులతో కలిసి బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పాలన అందించేందుకు ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ నెల 28 నుండి జనవరి 6, 2024 వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో కార్యక్రమం ఉంటుందని, ఇందులో మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగు తుందని అన్నారు. దరఖాస్తుల స్వీకరణకు ముందు రోజే దరఖాస్తులు అందజేసి, పూర్తి సమాచారం నింపే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తామని అడిషనల్ కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో ఎంపీపీలు గంగ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, సూడి శ్రీనివాస్ రెడ్డి, బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, జడ్పీటీసీ కరంచంద్ గాంధీ, మండల స్పెషల్ ఆఫీసర్‌లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# ప్రజాపాలనకు సర్వ సిద్ధం

**గ్రామ సభలకు అంతా రెడీ**

**నేటినుంచి జనవరి 6 వరకు నిర్వహణ**

**ప్రతి మండలం, మునిసిపల్ వార్డుల్లో సభలు**

**ఆరు గ్యారెంటీలతో అప్లికేషన్ ఇస్తాం**

**కలెక్టర్ పి. ప్రావీణ్య**

ప్రభాతవార్త,వరంగల్ : జిల్లాలో ప్రజాపాలన గ్రామ సభల నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు సభలు జరుగుతాయన్నారు. అర్హత గల ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అంజేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ సభల నిర్వాహణపై ఆమె ఒక ప్రకటన విడుదలజేశారు.

**ఎనిమిది రోజులపాటు సభలు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మొదలైన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామ, వార్డు సభలను నిర్వహిస్తున్న పేర్కొన్నారు.



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఎనిమిది రోజులు పాటు గ్రామ సభలను నిర్వహిస్తా మన్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామ, వార్డు సభలలో ప్రజల నుంచి ప్రభుత్వ పథకాలను దరఖాస్తులను స్వీకరించే oదుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామ సభకు ముందు రోజే ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామ కార్యదర్శులు, ఇతర అధి కారులు దరఖాస్తు పత్రాలను ప్రజలకు అందజేస్తారని చెప్పారు. ఈ దరఖాస్తులు నింపి ఆయా తేదీల్లో నిర్వహించే గ్రామ సభలలో అధికారులు అందజేయాలని సూచించారు. ఈ దరఖాస్తు పత్రంతో పాటు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఫొటోతో జతచేసి అందజేయాలన్నారు. ఎనిమిది రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు.

**నోడల్ ఆఫీసర్లతో పర్యవేక్షణ**

జిల్లా పరిధిలోని గ్రామ పంచాయతీలు, వరంగల్ మహానగర పాలకు సంస్థ పరిధిలోని 32 డివిజన్లలో నిర్వహించే ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణకు ముగ్గురు నోడల్ ఆఫీ సర్లను నియమించామని తెలిపారు. వీరి పర్య వేక్షణలో కార్యక్రమాలు జరుగు తాయ న్నారు. వరంగల్ ఆర్డీవో వాసు చందర్, నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, వరంగల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిష నర్ కృష్ణారెడ్డి నోడల్ ఆఫీసర్లగా వ్యవహరిస్తారని తెలిపారు. అలాగే 13 మందిని మండల స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. చెన్నరావుపేటకు డాక్టర్ ఎం.బాలకృష్ణ(జిల్లా వెటర్నరీ ఆఫీసర్), దుగ్గొండికి ఆర్.శ్రీనివాసరావు( జిల్లా ఆర్టికల్చర్ ఆఫీసర్), గీసుగొండకు దేవేందర్ (జిల్లా ఆడిట్ ఆఫీసర్), ఖానా పూర్‌కు ప్రదీప్ (డియిరీ డిప్యూటీ డైరెక్టర్), నల్లబెల్లికి భాగ్యలక్ష్మి (డీఎస్‌సీడీఓ), నర్సంపేటకు జి.జీవరత్నం( జిల్లా చీఫ్‌ప్లానింగ్ ఆఫీసర్), నెక్కొం డకు డి.ఉషదేవి(జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్), పర్వతగిరికి బి.సంజీవరెడ్డి(జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసర్), రాయపర్తికి పి.నరేష్‌కుమార్ నాయుడు (జిల్లా ఫిషరీ ఆఫీసర్), సంగం మండలానికి బి.రవీందర్ (జిల్లా మైన్స్ ఆఫీసర్), వర్ధన్నపేటకు పుష్పలత (బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్), వరం గల్‌కు ఎ.నర్సింహా మూర్తి( జిల్లా ఇండ్రస్ట్రీస్ జనరల్ మేనేజర్)లను నియ మించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.